
# వాణి



Telugu Cultural Association of Edmonton
1969
తెలుగు సాంస్కృతిక సంఘము

2025 Edition

## Table of Contents


| Content | Page |
| --- | --- |
| ముందుమాట | 3 |
| Executives and Youth Leaders | 4 |
| TCAE Executive Team Message | 7 |
| ఎడ్మంటన్‌లో సాహిత్యాభివృద్ధి | 9 |
| ఓల్డ్ స్కూల్ | 13 |
| శివ ధనుర్భంగము | 16 |
| ఒక కల | 17 |
| ఔ ఔషధం ..ఆ ...? | 18 |
| పెద్దలు చెప్పిన మాటలు | 20 |
| స్ఫూర్తి తో గిరిజ | 22 |
| వర్ణ చిత్రం | 26 |
| బుజ్జి కథ | 31 |
| తెలుగు బడి | 34 |
| పుష్పక విమానం | 35 |
| త్రిపుర విమాన సేకరణ | 36 |
| ఆర్యభట్ట | 38 |
| | |

| Content | Page |
| --- | --- |
| దేవాలయాల అంతర్గత శాస్త్రీయ కారణాలు | 40 |
| భారతీయ వాస్తుశిల్పులు/ నిర్మాణవేత్తలు | 42 |
| సుశ్రుతుడు | 44 |
| బహుశా Edmonton కి తెలుగుభాషతో | 46 |
| బతుకమ్మ పండుగ పాటల సాహిత్యం | 48 |
| బుర్ర కథ | 49 |
| Thoughts | 53 |
| వాస్తు | 56 |
| సున్నా – సున్నం | 57 |
| చీకటి వెలుగులు | 59 |
| శ్రద్ధాంజలి | 63 |
| మాట | 66 |
| స్త్రీ ధర్మం, స్వాతంత్ర్యం | 68 |
| | |

# ముందుమాట

**సంధ్యా రాణి వల్లూరి**

వాణి పత్రిక శ్రోతలు అందరికి విశ్వావసు
నామ సంవత్సర శుభాకాంక్షలు !!
ఎడ్మంటన్ లో మన తెలుగు రాష్ట్ర
ద్వయం ప్రజలు మరియు తెలుగు
భాషాభిమానులు కలసికట్టుగా తెలుగు
సాంస్కృతిక సంఘమును ముందుకు
నడపడానికి చేస్తున్న సహాయసహకారాలు ఎంతో
ప్రశంసనీయం, అందరికీ కృతజ్ఞతలు.
విశ్వ భాషలందు విరివిగా
నేర్చిన పండితుండవైన పాడితప్పి
మాతృభాష పట్ల మక్కువ వీడకు తెలివి కలిగి
మసలు తెలుగుబాల .. ..

అని జక్కంపూడి వారు అన్నట్టు మన ఎడ్మంటన్
వాసులు ఎంతో భాషాభిమానం కలిగిన వారని ఈ
పత్రిక మరొకసారి వెలుగులోకి
రావడం తో రుజువవుతున్నది.
మొదటిసారిగా 1970 లో వెలువడిన ఈ
పత్రిక ఎడ్మంటన్ లోని తెలుగు వారికి అందరికీ
ఎంతో ప్రేరణ గా నిలిచింది. ఇప్పుడు వెలువడిన
ఈ పత్రిక కూడా అందరికీ ప్రేరణగా నిలవాలని
ఆశిస్తూ ..

*మరల పలికిన స్వాగతము*
*మరువబోము ఈ ఆనందము*
*వాణి అను నామముతో*
*రాణి వలె వెలగబోవు*
*ఈ వినూత్న సంచికకు*
*మరల పలికిన ఈ స్వాగతము*
*మరువబోము ఈ ఆనందము*
*మీనాక్షి గారి ముందుమాటలు*
*కెనడా లో కంది పచ్చడి*
*యాజులుగారి మాట మంచి తో*
*మొదటగా వెలసిన వాణి పత్రికను*
*నెమరు వేస్తూ ముందడుగు వేస్తూ*
*మరల పలికిన ఈ స్వాగతము*
*మరువబోము ఈ ఆనందము*
*ప్రోద్బలాన్నిచ్చిన పోషకులతో*
*ప్రోత్సాహాన్నిచ్చిన పాఠకులతో*
*ఉత్సాహాన్ని పెంచే రచనలతో*
*మన ముందుకు వచ్చిన వాణి పత్రికకు*
*మరల పలికిన ఈ స్వాగతము*
*మరువబోము ఈ ఆనందము .*

వాణి పత్రిక ను ముస్తాబు
చేయటానికి సహకరించిన సంపాదకులకు మా
కృతజ్ఞతలు.
ఈ పత్రిక లో మనము మన తెలుగు సాంస్కృతిక
సంఘం మరియు వాణి పత్రిక ఆవిర్భావం
గురించి తెలుసుకోబోతున్నాం.
పిన్న పెద్ద తేడా
లేకుండా వ్రాసిన బుజ్జి కథలనుండి వైజ్ఞానిక
రంగం వరకు, భక్తి నుండి తత్వం వరకు విభిన్న
రచనలు ,కామిక్స్ తెలుగు మరియు
ఆంగ్లంలో పొందుపరచబడినవి .
నా మాటలు మీ ముందుంచే ఈ సువర్ణావకాశం
నాకిచ్చిన తెలుగు సాంస్కృతిక సంఘం
కార్యనిర్వాహక బృందానికి నా ధన్యవాదాలు.
అన్యభాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదనుచు
,సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా .... కాళోజీ



***Dr. Shravan Tanugula (Secretary)*** *it was a pleasant experience to serve Telugu community.*



***Prasanth Dumpala (Joint Secretry/Treasurer),*** *I am honored and privileged to serve as the joint secretary for our esteemed Telugu community this year. This role has granted me the opportunity to follow in the footsteps of 55 years of historical continuity, marked by discretion, integrity, knowledge, and commitment, fostering a stronger bond with our people.*



***Prasanna Nandyala****, It is my esteemed privilege to serve as Literary Secretary for our illustrious Telugu Community this year. This role has afforded me the opportunity to promote our rich cultural heritage and literary traditions, fostering a deeper connection to our beloved language and customs. Through the organization of community events and literary work, I have witnessed firsthand the profound impact that our shared heritage can have on unity, pride, and cultural identity. I am deeply humbled to contribute to the preservation and celebration of Telugu literature and culture, ensuring its continued relevance and vibrancy for generations to come.*



***Sri Satya Bhagavan Bolem,*** *TCA కమ్యూనిటీకి లైబ్రరీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా సేవ చేసే అవకాశం లభించడం నాకు గౌరవంగా ఉంది. ఈ పాత్ర నిజంగా గొప్ప అనుభవం, మా కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడటానికి నాకు అవకాశం లభించింది. నా పదవీకాలంలో, సేవ పట్ల మక్కువను పంచుకునే అంకితభావంతో ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. TCA కమ్యూనిటీకి, నా తోటి కార్యనిర్వాహక సభ్యులకు మరియు మా ప్రయత్నాలకు మద్దతు ఇచ్చిన వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ప్రయాణాన్ని విజయవంతం చేయడంలో మీ ప్రోత్సాహం మరియు సహకారం అమూల్యమైనవి. నా పదవీకాలం పూర్తి చేస్తున్నప్పుడు, కొత్త నాయకత్వంలో కమ్యూనిటీ అభివృద్ధి చెందడం మరియు అభివృద్ధి చెందడం కొనసాగించాలని నేను ఎదురుచూస్తున్నాను. TCA కమ్యూనిటీకి మరియు దాని అభ్యాస సంస్కృతిని మరియు జ్ఞానాన్ని పంచుకునే లక్ష్యాన్ని పెంపొందించడానికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ అద్భుతమైన అవకాశానికి మరియు ఇంతటి స్ఫూర్తిదాయకమైన ప్రయాణంలో భాగం కావడానికి నన్ను అనుమతించినందుకు మరోసారి ధన్యవాదాలు.*



***Sujata Balivada, a****s a proud volunteer with the Telugu Association of Edmonton, I have cherished the rewarding experience of actively engaging in the preservation and celebration of our vibrant Telugu heritage. Volunteering has given me profound insights into our rich cultural traditions, allowed me to foster meaningful connections within our community, and deepened my appreciation for the importance of passing our unique heritage to future generations. Each event has reinforced my commitment to promoting cultural awareness, unity, and pride among Telugu families in Edmonton*



***Hasitha Bathina (Youth Secretary-Leadership and Program organization):*** *Being a youth leader has given me the opportunity to connect with my community and celebrate our culture through various events. Working together has taught me many valuable skills and I am grateful to be part of such an amazing executive team.*



***Dyutith Tanugula (Youth Secretary-Technology and event coordination):*** *volunteering with other youth representatives to help organize events was a great opportunity.I had a privilege of playing arole in the bringing together of our Telugu community through cultural events such as Deepawali**.** I was pleased to work in this position that gave me an experience of leadership, organizational skill, social communication, event management and organization.*



***Sai Sharat Chandra Balivada (Youth Secretary-Technology and event coordination):*** *This year as a Youth Representative at the Telugu Cultural Association of Edmonton was an incredible experience. I could develop leadership skills, expanded my knowledge of Telugu culture and traditions, and contributed to the growth and engagement of our youth community. I'm grateful for the chance to learn, make new friends, and get involved in the community – it's been an amazing journey.*



***Satvik Aysola*** *(****Youth Secretary-Sports and public relations):*** *I'm honored to serve as the Youth Representative of the Telugu Cultural Association in Edmonton. Being part of this vibrant community has been an incredible experience, and I've learned the value of teamwork and collaboration. I'm grateful for the opportunities I've had and connections I've made through TCAE and I'm excited to contribute to our community's growth and success.*



***Tishita Rani Kovvada (Youth Secretary-Literary and communication):*** *I have loved volunteering as a youth leader as I developed many life skills, such as team work, problem solving, and time management. This also gave me a chance to help my community celebrate our culture together, emphasizing the importance of staying connected to our roots.*



***Nikitha Killi (Youth Secretary-Social media and Cultural relations):*** *Being a youth leader has given me the opportunity to connect with my community and celebrate our culture through various events. Working together has taught me many valuable skills and I am grateful to be part of such an amazing executive team!*



***Meghana Ramanathan (Youth Secretary-Literary and communication):*** *I am very grateful that I was given an opportunity to help out my community as a youth representative. This experience has been very rewarding, and I am excited for what will come next.*



***Divya Padarthi (Youth Secretary-Leadership and Program organization):*** *My experience as a youth leader has been a learning journey towards good communication, taking leadership roles, and leaving unforgettable impressions. I have had the opportunity to learn a multitude of lessons through being a youth leader and I still continue to learn!*



**Tanvi Nandyala** ***(Youth Secretary-Leadership and Program organization),*** *As a Telugu Cultural Association youth representative, I had an opportunity to participate in various events which allowed me to develop my leadership, time management and communication skills. I was fortunate to interact with various age groups and build lasting relationships within the community. These experiences helped me connect to the rich culture and heritage.*



**Tanushri Koorapaty** ***(Youth Secretary-Social media and Cultural relations), I*** truly enjoyed my time as a TCA Youth Leader and am very grateful for the opportunity to serve our vibrant Telugu community and for all the experiences I was fortunate to have, such as the Youth Hike, collaborating with other members of the TCA Executive Team, and being involved in the planning behind the scenes.

## TCAE Executive Team Message

In 2024, we had the privilege of having Dr. Shravan Tanugula serve as Secretary, Prasanth Dumpala as Joint Secretary/Treasurer, Prasanna Nandyala as Literary representative, Sujata Balivada as Social Activities representative, Shri Satya Bhagavan Bolem as Library Representative.

Their leadership played a pivotal role in strengthening the Telugu community in Edmonton. Notably, their efforts in launching the Youth Representatives Program encouraged greater youth participation in our cultural events, ensuring the preservation and continuation of our traditions for future generations.

A Year of Vibrant Events, TCAE hosted and supported several events that brought our community together:

- July 2024: TCAE organized a community picnic at Wilfrid Laurier Park, providing a day of fun, games, and bonding for families.
- August 2024: The youth hiking event at Mill Creek Ravine encouraged young members to connect with nature while fostering friendships.
- September 2024: TCAE played a key role in hosting the Ganapathi Pooja at the BCSA Temple, a spiritual gathering where children, youth, and adults participated. Later that month, we also contributed to the organization of Shree Vari Kalyanam at the BCSA Temple, enriching the community with our cultural and

Welcoming 2025 with New Initiatives: The newyear began on a high note with:

religious traditions. The whole Telugu community came together and contributed greatly to the seva by organizing food to near about 3000 people or more, and most importantly making Laddoo Prasadam, Which was appreciated by every other devoted communities. It was a great achievement to our Telugu people.

- November 2024: Our *Diwali celebration was a grand success, featuring cultural performances and showcasing the incredible talent within our community. The Youth Representatives Program played an essential role in making this event memorable.*

**Milestones:**

One of the biggest accomplishments of the Executive Team was successfully reviving TCAE's registration with the Alberta Registry, a process that had been stalled since 2017. This achievement ensures the continued growth and legitimacy of our organization for years to come.

One of the significant accomplishments of this year was the revival of Vani magazine after the last publication in 2016. We extend our sincere appreciation to the Literary Team and Telugu community for their tireless efforts in making this happen. Your dedication and passion have brought this iconic publication back to life, and we are grateful for your contributions.

- January 18, 2025: A Sankranthi celebration, complete with a Rangoli competition and Bhogi

Pallu for children, marking the beginning of Uthharayanam with festive spirit.

- January 2025: A Men's Night, offering an opportunity for community bonding.
- February 2025: A successful Women's Day Out, celebrating the strength and achievements of women in our community.

**Looking Ahead:**

The TCAE Executive Team is excited to continue fostering cultural engagement with upcoming events, including our Ugadi celebrations, collaborations with sponsors, and the establishment of updated bylaws to strengthen our organization.

We extend our heartfelt gratitude to our dedicated executive members, volunteers, sponsors, and the entire Telugu community of Edmonton for their unwavering support. Together, we continue to create a vibrant, connected, and culturally enriched community.

Sincere appreciation to our generous sponsors: We extend our heartfelt gratitude to the following sponsors for their remarkable support:

1. Shafi & Affan (Brothers) - Biryani Box: Platinum Sponsor

2. Praveen Baradi- Platinum Sponsor for Vani Magazine.

3. Janardhan Rao Peyyala_: Gold Sponsor (Food for Ugadi Celebrations)

4. Raj - Pharmasave: Gold Sponsor

5. Prasanna Peddireddy: Gold Sponsor (Ladies Day Out)

6. Ramesh - Dosa Guru: Supporter

7. Prem - Premier Furniture and Mattresses

8. MK - Aegan Property Management Inc.

9. Sunil Nama - Nam Law Office

10. Alekhya Yanampally - Realtor

11. Sunil Reddy Etikela - Realtor

12. John/Vijay - Redswan Pizza Beaumont: Promotion

13. 2414238 Alberta Inc.

14. Dinesh Reddy Nallamadhi - Comox Realty

15. Akshay - Samarth Holdings Inc.

16. Mahesh Vallabhaneni - Sarees

17. Rahul Manchanda - Weinspec Home Inspections

18. Mindi Srinivas-Sponsor (Ugadi Banner)

19. Padmaja Rani Velagapudi: Sponsor for Rangoli competition and Vani magazine.

**Message of Gratitude**

Your sponsorship has played a vital role in making our events successful. We truly appreciate your generosity and commitment to supporting our cause. Thank you for being part of this initiative and for your kindness and support.

On behalf of our entire team, I extend my thanks to all the TCAE members, youth volenteers and the sponsors. This past year has been a remarkable journey for the Telugu Cultural Association of Edmonton (TCAE), made possible by the unwavering dedication of our Executive Team.

**-Dr.Shravan Tanugula**

# ఎడ్మంటన్‌లో సాహిత్యాభివృద్ధి


**-దమయంతి**

**1997 లో** ఎడ్మంటన్ లో అడుగు పెట్టిన మాకు, ఈ నగరం ఎంతో మంచి మనసుతో స్వాగతం పలికింది. అందరు ఎంతో స్నేహభావంతో, కలసి మెలసి ఉంటూ, కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ ఒక కుటుంబంలా ఉంటున్న ఈ నగరంలో ఏదో విశేషం ఉంది అనిపిస్తుంది. మాకే కాదు, ఇక్కడ అడుగు పెట్టిన ప్రతి ఒక్కరి అనుభవం కూడా. దానికి కారణం ఇక్కడి తెలుగు సాంస్కృతిక సంఘమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక్కడి పెద్దలు వేసిన బాట అది, అందరికి ఆప్యాయతను పంచడం, ఎవరి స్థాయిని తక్కువ చేయకుండా అందరిని సాదరంగా ఆదరించడం,... అదే బాట లో కొత్తగా వచ్చిన వాళ్లు కూడా నడవడం తో అది ఎడ్మంటన్ ప్రత్యేకత గా మారిపోయింది.. అసలు ఎప్పటినుండి ఈ సంఘం మొదలయ్యింది, దీని పూర్వాపరాలు ఏమిటో ఒక సారి చూద్దాము...

సరిగ్గా 55 సంవత్సరాల క్రితం, 1968 డిసెంబర్ నెలలో, క్రిస్మస్ రోజులవి. బయట ఎముకలు కొరికే చలిని, మోకాళ్ళ లోతుల్లో కూరుకు పోతున్న మంచుని పట్టించుకోకుండా, కన్న తలితండ్రులను, బంధుమిత్రులను వదలి ఎన్నో వేళ్ళ మైళ్ళ దూరం లో ఉన్న కెనడా లోని ఒక చిన్న పట్టణమైన ఎడ్మంటన్‌లో, కలుసుకున్న స్నేహితులనే బంధువుల కన్నా ఎక్కువగా భావించుకుంటూ, మాతృ భాష మీద మమకారంతో తెలుగు తల్లికి ఇంకా ఎలా దగ్గరవగలుగుతాము అన్న ఆలోచనలతో, ఏమైనా చేయాలనే తపన తో నలిగి పోతున్న తెలుగు భాషాభిమానులు కొంత మంది, మతుకుమల్లి వారి ఇంట్లో క్రిస్మస్ శలవుల పార్టీ లో కలుసు కోవడం జరిగింది. ఆ రోజుల్లో పుస్తకాలే పెద్ద కాలక్షేపం. సాహితీ చర్చలు, సినిమాలు, పుస్తకాలు, పాటలు, ఇవే ఇక్కడ ఉన్న తెలుగు వారికి అత్యంత ఆనందాన్నిచ్చే విషయాలు. ఇవన్నీ అందరం కలసి చేసుకుంటే ఆనందం రెట్టింపు అవుతుందనే ఉద్దేశంతో, మనం ఒక తెలుగు సాంస్కృతిక సంఘాన్ని ఎందుకు స్థాపించకూడదు అనే ఆలోచన వచ్చింది. ఆ ఆలోచనతోనే ఆగకుండా మరుసటి నెలలోనే, అంటే 1969 సంక్రాంతి పండుగ రోజు, అల్బెర్టా యూనివర్సిటీ ప్రాంగణం లోని టోరీ బిల్డింగ్ లో ఆంధ్ర సాంస్కృతిక సంఘం లాంఛనంగా ఏర్పడింది! మతుకుమల్లి సుబ్బారావు గారు ప్రెసిడెంటు గాను, కోటా రెడ్డి గారు సెక్రటరీ గాను, నరసింహా చారి గారు ట్రెజరర్ గాను, మొట్ట మొదటి సంఘం ఏర్పడింది. మతుకుమల్లి సుబ్బారావు గారు, వారి శ్రీమతి సుశీల గారు, పిల్లలు -సావిత్రి గారు, విద్యాసాగర్ గారు, ఏలేశ్వరపు నాగేశ్వర రావు గారు, వారి శ్రీమతి కానక దుర్గ గారు, కొండవలస శ్యామ సుందర రావు గారు, వారి శ్రీమతి

దమయంతి గారు, అష్టకాల చంద్రశేఖర రావు గారు, వారి శ్రీమతి సావిత్రి గారు, అష్టకాల బాలకృష్ణ రావు గారు, వారి శ్రీమతి దేవకీ గారు, ద్వారపు విఠల్ రావు గారు, దొర గారు, కోటా రెడ్డి గారు, బద్రి నారాయణ గారు, నరసింహా చారి గారు, వలుపదాసు మురహరి గారు, ... ఇలా ఇంచుమించుగా ఇరవైమంది సభ్యులతో 1969 లో ప్రారంభమైన ఆంధ్ర సాంస్కృతిక సంఘం, ఉత్తర అమెరికా లోనే మొట్ట మొదటి భాషా ప్రాతిపదికగా ఏర్పడిన సంఘం అంటే చాల గర్వంగా ఉంటుంది! ఆంధ్ర కల్చరల్ అసోసియేషన్గా పేరు గాంచిన ఈ సంఘానికి సాహిత్యము, సంస్కృతి రెండు కళ్ళు, రెండు కాళ్ళు కూడా. అందుకే, మన పండుగలు, వనభోజనాల తో పాటు సాహిత్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిశ్చయించుకున్నారు. ఆంధ్ర సాంస్కృతిక సంఘానికి అనుసంధానంగా ఒక పత్రికను ప్రచురించాలని నిర్ణయించుకున్నారు. దాని ఫలితంగానే, 1970 వ సంవత్సరం, ఆగష్టు 15 వ తేదీ నాడు, ఈ. నాగేశ్వరరావు గారు, కె. దమయంతి గారు, వై. మీనాక్షి గార్ల తో కూడిన సంపాదక వర్గంతో తయారైన ఆంధ్ర సాంస్కృతిక సంఘ పత్రిక "వాణి" విడుదల అయ్యింది. ఇది ఉత్తర అమెరికా లో నే మొట్ట మొదట విడుదలైన తెలుగు పత్రిక అని మీ అందరికి తెలుసు. ఎడ్మంటన్ లోనే ఈ రెండు కూడా మొదలవడం మా ఎడ్మంటన్ వాసులందరికి ఎంతో గర్వకారణం! తెలుగుటైపు రైటర్ కూడా లేని ఆ రోజుల్లో ఆర్టికల్స్ అన్ని చేత్తో వ్రాసే వారు. ఎంతో అందమైన చేతివ్రాతతో ఉన్న రచనలు చదవడానికే కాదు చూడ్డానికి కూడా చాలా ముచ్చటగా ఉన్నాయి!

ఇదుగో ఇదే ఆ చారిత్రాత్మక వాణి పత్రిక ముఖచిత్రం!



36 పేజీలతో విడుదలైన ఈ పత్రిక విషయ సూచిక, మరియు, అద్భుతమైన ముందు మాట:

ఇంతవరకు ఎవరికీ తెలియని ఇంకో విశేషం ఏమిటంటే, మన మాచిరాజు సావిత్రి గారు వ్రాసిన నాటకం "ఊరక రారు మహాత్ములు" కూడా ఇందులో ప్రచురింప బడింది. బహుశా ఇది కూడా ఉత్తర అమెరికాలో ప్రచురించిన మొట్ట మొదటి తెలుగు నాటకంగా చెప్పుకోవచ్చేమో! కేవలం మూడు పాత్రలతో

కూడిన ఆ నాటకాన్ని ఆవిడ రాయడమే కాకుండా, వారి అన్నగారు, విద్యాసాగర్ గారు, మరియు మద్దూరి శాస్త్రి గారి తో కలసి ప్రదర్శించారు కూడా. ఈ మొట్ట మొదటి వ్రాతసంచిక, వాణి లో ప్రచురించిన రచనలు ఏమిటంటే, పులిగండ్ల మల్లికార్జునరావు గారు రాసిన "కెనడా లో కంది పచ్చడి", ఈ. కె. దుర్గ గారు రాసిన "ఉద్యోగం పురుష లక్షణం", వై. పి. సోమయాజులు గారు రాసిన "మాట-మంచి", వై. మీనాక్షి గారు రాసిన "నిజం" మరియు పుస్తక సమీక్షలు, వార్తలు-విశేషాలు.

చక్కగా పెన్ను తో రాసిన రచనలతో, బొమ్మలతో నిండిన ఆ నాటి వాణి తర్వాత వరుసగా ప్రతి సంవత్సరం కొత్త కొత్త మార్పులతో వాణి వ్రాత సంచికల ప్రచురణ జరుగుతూనే ఉంది. ఈ వ్రాత సంచికలలో కొన్ని విశేషాలేమిటంటే, 1970 నుండి 76 వరకు కొంత వరకు ఎవరి రచనలు వాళ్ళు రాసుకోగా, మిగిలినవన్నీ శ్రీమతి కె. దమయంతి గారు రాసేవారట! 1977 సంచిక విశేషమేమిటంటే, మొత్తం 57 పేజీలతో వెలువడిన వాణి లో ఆద్యంతమూ ఒకే చేతి వ్రాత కనిపిస్తుంది. అది శ్రీ మతుకుమల్లి సుబ్బారావు గారిదే కావడం విశేషం!

1980 ప్రాంతం నుండి, చిన్న పిల్లలకు కూడా అర్థం కావాలనో ఏమో కానీ ఇంగ్లీష్ ఆర్టికల్స్ కూడా "వాణి" లో చోటు చేసుకోవడం గమనార్హం. ఆర్టికల్స్ సేకరణ, సంకలనం, ప్రచురణ అంతా అసోసియేషన్ నిర్వాహక వర్గానిదే బాధ్యత. ప్రతీ సంవత్సరం మారే నిర్వాహక సిబ్బంది కి అది కొంచెం కష్టం గా మారడం తో నెమ్మది నెమ్మది గా 1990 ప్రాంతాల నుండి రెండేళ్లకో సారి ప్రచురించడం మొదలు పెట్టారు. 2015-16 శీర్షికే ఆఖరి ప్రింట్ వెర్షన్. విచిత్రమేమిటంటే, మొట్ట మొదటి వాణి సంపాదక వర్గం లో శ్రీమతి కె . దమయంతి గారు ముఖ్య పాత్ర వహించగా, ఆఖరి ప్రింట్ శీర్షిక వాణి ని సమకూర్చిన నా పేరు కూడా దమయంతి కావడం విశేషం!


ఆ నాటి నుండి ఈనాటి వరకు కూడా వాణి పత్రిక ఎడ్మంటన్ సాహిత్యాభిలాషులందరికి వేదికగా నిలిచింది. రచనలు అంటే, కథలు, కవితలే కాదు, నాటకాలు, బుర్రకథలు కూడా సాహిత్యంలో ప్రక్రియలే. ఆ రోజుల్లో మద్దూరి శాస్త్రి గారు, ముత్యాల కృష్ణయ్య గారు, మొదలైన వారు నాటక బ్రహ్మలుగా పేరు పొందారని విన్నాము. మేము 1997 లో వచ్చినప్పటినుండి లీల గారు చాల ఏళ్ళు, ప్రతి సంవత్సరం, ఒక నాటకాన్ని రాసి, అందరితోనూ ప్రాక్టీస్ చేయించి ప్రదర్శించేలా చేసేవారు. తర్వాత, పద్మజా రాణి గారు, తనదైన శైలి తో, హాస్య నాటకాలు వ్రాసి, ప్రదర్శించి అందరిని అలరించారు. పాత రోజులతో పోలిస్తే, ఎడ్మంటన్ లో సాహిత్యం అభివృద్ధి చెందిందా లేదా అని ఆలోచిస్తే, భాషాభినం అయితే తగ్గలేదనే అనిపిస్తుంది, తమకి తెలుగు భాష బాగా వచ్చినా రాకపోయినా

తమ పిల్లలకి నేర్పించాలనే కుతూహలం మాత్రం ఎక్కువయిందనే చెప్పాలి. అది మా తెలుగు బడి లో ప్రతి సంవత్సరం పెరుగుతున్న నమోదవుతున్న విద్యార్థుల సంఖ్య ని చూస్తే అర్థమవుతుంది. కోవిడ్ మూలంగా కొన్ని సంవత్సరాలు సాహితీ చర్చల కార్యక్రమాలు మూల పడినా కూడా అంతర్జాల మాధ్యమంలో కూడా కొన్ని సాహితీ సభలు జరుపుకున్నాము . కోవిడ్ సద్దుమణిగాక ఇప్పుడు అన్ని సాంస్కృతిక కార్యక్రమాలు, సాహితీ సభలు జోరుగా,
హుషారుగా జరుపుకుంటున్నాము. సాహిత్యాభిలాష ఇలాగే, ఇంకా ఇంకా అభివృద్ధి చెందాలని, మన పెద్ధవారి ఆశీర్వాదం మన ముందు తరాలకి కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఈ వ్యాస రచన కోసం సహకరించిన శ్రీమతి మతుకుమల్లి సుశీల గారు, శ్రీమతి మాచిరాజు సావిత్రి గారు, శ్రీమతి పులిగండ్ల లీల గారికి, నా ప్రత్యేక అభినందనలు. ఈ వ్యాసం కోసం వారి ముగ్గురిని చాలా ఇంటర్వ్యూ లు చేసి ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. అందులో గత రోజుల వైభవాలు, కష్టాలు, సుఖాలు అన్నీ ఉన్నాయి ... ఆ రోజుల్లోకి వెళ్లి, అప్పటి వారి అనుభవాలను, అనుభూతులను చవిచూసే భాగ్యం నాకు దక్కడం నా అదృష్టం గా భావిస్తున్నాను. వారి ముగ్గురికి నా మనస్ఫూర్తి ధన్యవాదాలు! ఈ మధ్యనే మనందరికీ దూరమైన శ్రీమతి సుశీల సుబ్బారావు గా అందరికి తెలిసిన మన పెద్ద సుశీల ఆంటీ మనందరికీ ఇచ్చిన కానుకలు ఆంధ్ర సాంస్కృతిక సంఘం, ఎడ్మంటన్ లో వెంకటేశ్వర స్వామి దర్శనం, మన తెలుగు బడి, అన్నమాచార్య ఆరాధన, ఇంకా ఎన్నెన్నో... ఆవిడకి నా హృదయ పూర్వక నివాళులు!!

చూస్తుంటే, ప్రస్తుతకాలం గతం గా మారటానికి ఎంతో సేపు పట్టదు అనిపిస్తుంది. కానీ, మన భావి తరానికి ఒక అందమైన గతాన్ని మనం కూడా ఇవ్వాలంటే, ఆ గతం వారికి అర్థం కావాలంటే, మన పిల్లలకి మన భాషాసౌందర్యాన్ని రుచి చూపడం చాల అవసరం, అందుకు మనం చాల కృషి చేయాల్సి ఉంటుంది...

# ఓల్డ్ స్కూల్




**రచన : మురళి బాబు**

చిత్రం : అంతర్జాల సేకరణ

"నాకు తారసపడిన ప్రతి వదనం, గూఢంగా పరిశీలిస్తే ఏదో కథనం, అది బాధో, వ్యధో" అని ఏదో అనబోతుంటే, నా మాటలకు , ఆలోచనలకు అడ్డుతగులుతూ సునీత అంది "ఆపుతావా ఇక, నువ్వు మరీ ఓల్డ్ స్కూల్".

"ఇప్పుడెందుకు అనిపించింది." అని పుస్తకం పేజీల మధ్య పెన్ ఉంచి తనవైపు తిరుగుతూ అడిగా.

"అవుట్ డేటెడ్ కాబట్టి" అంటున్నా "చొక్కాకు జేబు ఉండాలి అందులో పెన్ను ఉండాలి అది ఇంకు పెన్నే అయుండాలి, ఇండిగో స్టోర్ లో కొన్న పుస్తకాలకు అట్టలేస్తుంటావు, ఆపిల్ వాచ్ కొని కూడా పాత చేతి గడియారం వేసుకుంటావు" అని చిరాకు గా అనేసి టీవీ రిమోట్ తో వాల్యూం పెంచి ఏదో వెబ్ సిరీస్ చూడడం మొదలెట్టింది

నేను నిజంగానే ఓల్డ్ స్కూలా? అంటే పాతబడిపోయానా , ఆంగ్లం నుంచి తెలుగు కి సరిగ్గా తర్జుమా అయింది. ఓల్డ్ స్కూల్ - పాతబడి.

చేసేది ఐటీ ఉద్యోగం అయినా, పెన్ను పెద్దగా వాడకపోయినా అది నా అలవాటు, పెన్ను పెట్టుకోవాలంటే చొక్కా జేబు ఉండాలి అందులో పెద్ద ఇబ్బంది ఏముందో. కార్పెంటర్, టైలర్ లా చెవులో పెట్టుకోవాలా ? కళాశాల రోజుల్లో ఓషో పుస్తకాలు చదువుతున్నారని తెలిస్తే ఇంట్లో తిడతారని అట్టలేసి చదివి అదే అలవాటు అయ్యింది.

సరేలే చూద్దాం అని, రేపు కార్యాలయానికి ట్రైన్ లో వెళ్దామా లేక కారు తీసుకొని వెళ్దామా అని ఆలోచనలో మునిగిపోయా. నెల కి ఒక్కసారి కార్యాలయానికి వెళ్ళాలి మిగతా దినాలు గృహమే కార్యాలయం.

ఉదయాన బ్యాక్ ప్యాక్ లో లాప్టాప్ , చార్జర్ , ఫోన్చార్జర్ , హెడ్ ఫోన్స్, రైల్లో చదువుకోవడానికి ఒక పుస్తకం, కాసింత డాలర్ల చిల్లర అన్ని సర్దుతుంటే పెళ్ళాం పిల్లలు నవ్వుకుంటున్నారు. మనల్ని చూసి నవ్వనిదెప్పుడని బయలుదేరాను.

నేను ఎక్కింది మొదటి స్టాప్ కాబట్టి ట్రైన్ కొంచం ఖాళీగానే ఉంది. ఒక సీటు చూసుకొని, కాదు చూసుకోకుండానే కూర్చున్నాను. డౌన్ టౌన్ లో

కార్యాలయానికి ఒక అరగంట పడుతుంది. సరే అని ఇక పుస్తకం తీసి చదవడం మొదలుపెట్టాను. వచ్చేస్టాప్ లో చాలా మంది కళాశాల విద్యార్థులెక్కారు, అలా ట్రైన్ సాగుతుండగా ఒకసారి పరికించా, అందరూ వాళ్ళ వాళ్ళ ఫోన్లు చూడడంలో తలలు వంచి నిమగ్నమైవున్నారు.

పరిశీలనగా చూస్తే అందరు ఫోన్లకు మంచి మంచి ఫోన్ కేసులు వేసుకొనున్నారు. పుస్తకాలకు అట్టలేయడం వంటిదే ఫోన్ కి ఫోన్ కేసు అనిపించింది. మరీ నేనెందుకు ఓల్డ్ స్కూల్ ?? అనుకుంటూ మళ్ళీ పుస్తకంలోకి వెళ్ళిపోయా.

స్టాప్ రాగానే దిగి పక్కనే ఉన్న టిమ్ హర్టన్స్ కాఫీషాప్ కి వెళ్లి వరుసలో నిలబడ్డా. "మెషిన్ నాట్ వర్కింగ్ కాష్ ఓన్లీ" అని ఉండడం తో చాలామంది బయటకు వెళ్తున్నారు. త్వరగానే ముందుకు కదిలి చిల్లర ఇచ్చి కాఫీ తీసుకున్నాను. నాలాంటి ఒకరో ఇద్దరో "ఓల్డ్ స్కూల్స్" కూడా కాఫీకి డబ్బులిచ్చి కొనుక్కున్నారు. ఎప్పుడూ గెలిచే జట్టుపైన, ఎప్పుడైనా గెలిచే అవతలి జట్టుసారధిలా అనిపించి కార్యాలయం వైపు నడవసాగాను కాఫీ చప్పరిస్తూ.

నెలంతా ఇంటినుంచి పనిచేస్తాం, ఈ ఒక్క రోజు కార్యాలయానికి రావడం కేవలం సహచరులును కలుసుకోవడం కోసమే. రాకపోయినా సంస్థకి పెద్ద పోయేదేమీలేదు. ఆయినా వచ్చి మీ సహఉద్యోగులను కలవండి, సరదాగా గడపండి అనే ఉద్దేశం తోనే ఇది మొదలుపెట్టారు. ఇది చాలా ఓల్డ్ స్కూల్ అయినా ఇందులో ఒక గోల్డ్ ఫీల్ ఉంది. చాలా సంభాషణలతో , పిల్లల చదువులు దగ్గరనుంచి టెస్లా, ట్రంప్ వరకూ సాగి రోజు గడిచిపోయింది.

ష. రా. మాములుగా మళ్ళీ ట్రైన్ , ఈ సారి సీటు దొరకలేదు నిలబడే చూస్తున్నా అవే ఫోన్లు కానీ కేసులు, అవి పట్టుకొన్న మొహాలు వేరే. ఇంటికి వచ్చి పనులన్నీ తెమిల్చి పడుకోబోయేముందు ఎలక్ట్రానిక్ లాక్ సిస్టం ఉన్నాకూడా, అన్ని తలుపులు ఒకసారి తడిమిచూసికానీ లైట్లాపలేదు. ఇది కూడా చూసి నవ్వుకొనే మిగతా ముగ్గురూ నిద్రలోకి జారుకుని ఒక అరగంట అయ్యింది.



# TCAE Youth Hike



# శివ ధనుర్భంగము



**ఛందస్సు: ఆటవెలది**

**రచన: హైమ యద్ధనపూడి**

**రామ లక్ష్మణులు మిథిలకేగుట:**

గాధి సుతుని వెంట గజగమనముతోడ
రామలక్కుమనులు రాజవరులు
మిథిల వాసులెల్ల మిక్కిలి గణుతింప
జనకుని సభకేగె జన్నమరయ

**రాముని వినయము:**

గురువుడొసగి నాజ్ఞ గోముతో పాలించి
రామరేడు మొక్కె రాజధరుని
వింటి వద్ద కేగి వినయము మీరగా
నిఖిల లోకజనులు నిలచి జూడ

**వివాహ ప్రస్తావన:**

ఎత్తినట్టి విల్లు ఎక్కుపెట్టగ రాము
డల్లె తాడు లాగె నల్లగాను
పిడుగు రవము చేసి పెళ్ళున విరిగెను
రాఘవుని కరమున లగ్గు ధనువు

దూత తెచ్చెనూసు తోషముతో విని
దశరథుడు గురువుల దరికి వెడలె
ప్రీతి తోడ వారు వివరము నాలించి
సమ్మతి నిడిరి బహు సంతసిల్లి

సంబరమున రాజు సతులతో వాచించి
సూరి, యొజ్జల వెను శోభ తోడ
వియ్యమందగాను వెడలె మిథిల దిక్కు
కుతుకము చెలరేగె కోసలమున.

**శివ ధనుర్భంగము:**

జనకుని మనమెల్ల ఝల్లు ఝల్లనిపించ
కౌశికు వదనమున కాంతి మెఱయ
హరుని విల్లు యెత్తె హరియవతారుడు
రవికుల హిమకరుడు రాఘవుండు

**సీతా రామ కళ్యాణము:**

మిథిల లోన ఎగసె మిన్నంటి పందిరి
పుడమి పీటయయ్యె పులకరించి
రాముడపుడు పట్టె రమణి హస్తకమును
విశ్వమందు కురిసె విరుల వృష్టి

# ఒక కల



**- చేబోలు సత్య ఆదిత్య**

"నేను కలలో ఉన్నా నా? ఇదిఏ ప్రదేశం? ఈ అందమైన బీచ్ లో ఎవరు లేరు ఎందుకు?" ఇవేఆలోచనలు నా మనసులో తిరుగుతున్నా యి. నేను అప్ప డు పరిపూర్ణస్వరూపంలో ఉన్న మహాసముద్రం ముందు నిలబడిఉన్నాను. అలలు ఆకాశాన్ని తాకుతూ గర్జిస్తున్నా యి, చల్లని గాలి నా ఎముకల్ని చీల్చు తున్నట్టుగా ఉంది, గాలి లోని ఉప్పు తేమతో నా పెదాలు ఎండిపోయాయి. చుట్టూ చూస్తే, బీచ్ లో ఎవరూ కనిపించలేదు, కానీ నేను ఏకాంత సమయాన్ని ఎంజాయ్ చేస్తున్నా ను.

చొక్కా విప్పి బీచ్ మీద పరుగెత్తడం మొదలుపెట్టాను. నన్ను ఒక దొంగల గుంపు వెంటాడినట్టు,పరుగుతీస్తున్నాను.
ఊపిరితీయలేకపోతున్నా ను కానీ ఆనందిస్తున్నా ను. చివరకు నేలపైపడ్డాను, నా ఊపిరితిత్తులు గాల్లోని ఆక్సిజన్ ను మొత్తం లాగుకునేప్రయత్నం చేస్తున్నాయి. పైకిచూస్తే, ఉరుముతున్న ఆకాశాన్ని చూశాను, అందులోని మేఘం నుంచి ఒక చిన్న చినుకు బిందువు లాగా మార నా వైపుకిఒచ్చి ంది. చల్లని చిన్న బిందువులు నా ముఖంపై పడుతున్నా యి, నా కళ్లమూసేసాను, నా కంటిపాపలు వాన చినుకులనుండి తప్పించుకునేప్రయత్నంలో అటూ ఇటూకదులుతున్నా యి.

నేను వెంటనేనిలబడిసముద్రం వైపు చూసాను, అలలు నన్ను తాకడానికిఎదురు చూస్తున్నా యి. నా చేతులను విస్తరించి, గాఢంగా శ్వాస తీసుకున్నా ను, నీలి సముద్రం వైపు సూటిగా చూశాను. ఒక్కసారిగా గాలి వేగానికినేను వెనక్కి తోసివేయబడ్డాను. ఒక పెద్దఅల, చిరుత వేటాడుతున్నట్టు ఎగసివచ్చి ంది, దాని వెంట గుంపుగా ఇతర అలలు వచ్చా యి. ఆ అలలు నా శరీరాన్ని తాకబోతున్నాయి అని ఆనందంతో నిలుచ్చు న్నా ను, కానీ ఆ అలలు నెమ్మదిగా నా కాళ్లను మాత్రమేతాకివెనక్కి వెళ్ళి పోయాయి, నేను కొంచెం నిరాశ చెందాను.

అప్ప డు నేనొక అడుగు ముందుకు వేస్తే, ఇంకో అల నన్ను తాకుతుందేమో అనుకున్నాను. ఆ అల కూడా నన్ను తాకలేదు, కానీ నా చేతులవరకూ వచ్చింది. ఈసారికోపం వచ్చి ంది, కానీ పట్టుదలతో మూడడుగులు ముందుకు నడిచాను, నా చేతులు మూసుకుని నిలుచున్నాను. ఈసారి నాకళ్ళు తెరిచి,

మరొకసారి అలల సైన్యం నన్ను ఎదుర్కొనేందుకు వస్తున్నట్టు చూశాను. అవి నా తలపైకివచ్చాయి, నా గుండె ఉత్సాహంతో కొట్టుకుంటోంది, నేను నా చేతులు విప్పి ఆ అలలను ఆహ్వానించాను.

"గష్ష్!" అని అలల శబ్దం నా చెవుల్లో మార్మోగింది. నా వెన్ను పూస మీదుగా ఒక జలదరింపు జారింది, నా మనసు ఆనందంతో నాట్యం చేసింది, నేను నా కోరిక నెరవేర్చుకున్నట్టు అనిపించింది. నాకు దేవుడు పక్కన ఉన్నట్టుగా అనిపించింది. నేను కళ్ళు తెరిచాను, అమ్మ కోపంతో చూస్తూ, చేతిలో ఒక మగ్ పట్టుకుని ఉంది. ఆమెనన్ను లేపడానికి ప్రయత్నిస్తోంది:)..!!

## ఔ ఔషధం ..ఆ ...?

**- చేబోలు సత్య ఆదిత్య**

### ఆ ఆందోళన!:

రాజమండ్రి దెగ్గర ఒక పల్లెటూరులో.... వర్షం బాగా కురుస్తోంది, బుజ్జి కిటికీనుండి గోదావరినది ఉప్పొంగుతూ వేగంగా ప్రవహిస్తుండటాన్ని చూస్తోంది. "అమ్మా , మనం సేఫ్ గా ఉంటామా?" అని ఆందోళనగా అడిగింది.

బుజ్జివాళ్ళ అమ్మ, సామాను ప్యాక్ చేస్తూ, నవ్వుతూ "ఎం భయం లేదు మనం తాతయ్య, నానమ్మ ఇంటికి వెళ్తున్నాము, మనం అందరం అక్కడ సేఫ్ గా ఉంటాం" అంది.

అంతలో, బుజ్జి వాళ్ళ నాన్న, నీరు కారుతున్న గొడుగుతో లోపలికి అడుగుపెట్టాడు. "దౌళేశ్వరం బ్యారేజ్ గేట్లు అన్నీ ఎత్తేశారు. ప్రభుత్వము లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయమని హెచ్చరిక ఇచ్చింది. మనం వెంటనే వెళ్ళాలి," అన్నారు.

### తాతమ్మ, ఇంట్లో:

బుజ్జి, ఇంకా తన అన్నదమ్ములందరూ పెద్దింటిలో చలాకీగా ఆటలు ఆడుతూ వున్నారు. బయట వర్షం పడుతూనే ఉంది, కానీ లోపల పండగ వాతావరణం!

"బయటి పెరట్లో ఆడుదాం!" అని బుజ్జి తమ్ముడు ఉత్సాహంగా అన్నాడు.

వెంటనే పిల్లలు బయటికి పరుగులు తీసి, వర్షంలో ఎగురుతూ, నీటిలో తడుస్తూ, చిందులేస్తూ ఆటలు ఆడుతున్నారు.

కానీ రెండు రోజులు ఆ వర్షంలో ఆడిన తర్వాత, బుజ్జికి జలుబు గాను, నీరసం గాను అనిపించింది.

"అయ్యో! నీకు జ్వరంగా ఉంది, వొళ్ళు చాలా వెచ్చగా ఉంది" అని బుజ్జి వాళ్ళ అమ్మ, బుజ్జి నుదురు పట్టుకుని చూసింది.

**ఔ ఔషధం:**

డాక్టర్ తన పరీక్షలు చేసి "వైరల్ ఫీవర్ ఇది. మీ పాపకు బాగా ద్రవపదార్థాలు ఇవ్వండి, మందులు సమయానికి పట్టించండి" అన్నా డు.

"బుజ్జి! నువ్వు కొంచెం కొంచెంగా అయినా తినాలి. అది చాల ముఖ్యము" .

ఇంటికివచ్చిన తర్వాత, బుజ్జికీవాళ్ళ అమ్మ అనేక రకాల వంటకాలు చేసి తినిపించడానికి ప్రయాత్నించింది.

"బుజ్జి, ఇలా వేడి వేడి ఇడ్లీ తినవే," అని బ్రతిమాలింది.

"నాకేమీ తినాలని లేదు, అమ్మా," అని బుజ్జి నీరసంగా అన్నది.

రోజులు గడుస్తున్నాయి. బుజ్జి బలహీనంగా మారింది. "ఏం చేద్దాం? ఈ పిల్ల ఏమీ తినడం లేదు," అని బుజ్జి తల్లి ఆందోళనగా అంది.

"నేను ఒక ప్రయత్నం చేస్తాను," అని నానమ్మ వంటగదిలోకి అడుగుపెట్టింది.

**ఆ ఆవకాయ:**

వంటగదిలో నానమ్మ గత ఏడాది చేసిన అవకాయ పచ్చడి తీసుకొచ్చింది.

"బుజ్జి ఇంతవరకు తినక పోయినా, కొంచెం పుల్లటి, ఉప్పుగా ఉండే, ఈ రుచి చప్పరించిన ఆకలిని మేలుకోమడానికీ సహాయం చేస్తుంది," అంది నానమ్మ.

"అత్తమ్మా, బుజ్జికి కారము ఏమాత్రం ఇష్టం లేదు. దీన్ని తింటుందా?" అని తల్లి సందేహపడింది.

"ఒక్కసారి ప్రయత్నిద్దాం," అని నానమ్మ నెమ్మదిగా అవకాయ పచ్చడితో వేడి అన్నం, నెయ్యి కలిపి, బుజ్జికి తీసుకు వచ్చింది.

"బుజ్జి, ఒక్క ముద్దతింటావా? నీ కోసమే తయారు చేశాను," అని ప్రేమగా బ్రతిమాలుతూ బుజ్జి దగ్గరకు వాలింది నానమ్మ.

"నాకు ఏమీ వద్దు!" అని బుజ్జి ఏడుస్తూ అంది.

కానీ, పచ్చడి ముద్ద పెదవులకి తాకగానే, ఆ పుల్ల, ఉప్పు, కారముల రుచులు నాలుక మీద విస్తరించాయి.

"వావ్!" అంటూ, ఇంకా ఒక ముద్ద తినడానికి ముందుకి వచ్చింది బుజ్జి.

"నచ్చిందా? హమ్మయ్య !" అని బుజ్జి తల్లి ఆశ్చర్యంతో అంది.

కొత్త ఇష్టమైన వంటకం-?:

కొన్ని రోజులు గడిచిన తరువాత, అవకాయ అన్నం, నెయ్యి బుజ్జికి ఇష్టమైన వంటకంగా మారింది. తన శక్తిని తిరిగి పొందింది, ఆ చిరాకు తగ్గింది.

ఒక రోజు మధ్యాహ్నం, బుజ్జి నానమ్మను చూస్తూ "నానమ్మ, మరి కొంచెం అవకాయ ఇవ్వవా?" అని నవ్వుతూ అడిగింది.

"ఈ ఆవకాయ జాడి నీకోసమే బుజ్జి. తీసుకో!" అని అంది ప్రేమగా నానమ్మ.

"నీకు ఒకటి చెప్పనా అమ్మా? "ఆ" అంటే "ఆవు" కాదు .."ఆవకాయ" !!" అని చిలిపిగా నవ్వింది బుజ్జి.

తనతో పాటు అందరు నవ్వారు.

## పెద్దలు చెప్పిన మాటలు

**శ్రీమతి. పద్మజ వెలగపూడి**

1. ఆస్తి పెరగాలంటే మార్గాలు అనేకం, కానీ అభిమానం పెరగాలంటే మాత్రం ఆత్మీయత

ఒక్కటే మార్గం.

2. పలకరింపు లేకపోతే, ఎంతటి గొప్ప బంధం అయినా క్రమంగా దూరం అవుతుంది.

3. బాధ లో అయినా, సంతోషం లో అయినా, డబ్బున్నా లేకున్నా, ఎవరున్నా లేకున్నా,నీకు నేనున్నా, నేనున్నా నేస్తం అనేవారు నిజమైన స్నేహితులు.

4. కష్టలు, కార్పణ్యాలు , కోపతాపాలు ,కుళ్ళూ-కపటం , ఈర్ష్యా-ద్వేషాలు, వాళ్ళకి ఉంది-మాకు లేదు, అనే ఆలోచన లేకుండా జీవితం గడపాలి.

5. నియమిత ఆహారం, ప్రశాంతమైన మనసు , సానుకూల ఆలోచన ఈ మూడు ఉంటే చాలు. ఏ వైద్యుడు అవసరం లేదు.

6. అప్పుడప్పుడు గుర్తు కు వచ్చేవి పరిచయాలు, అప్పటికప్పుడు గుర్తుకు వచ్చేవి అవసరాలు, నిరంతరం గుర్తుకు వస్తుండేవి ఆత్మీయతలు. -(సర్వేజనా సుఖినో భవంతు)









# TCAE Diwali









# స్ఫూర్తి తో గిరిజ



**రచన: వాసంతి చెన్నా**

వినాయకపురం అనే ఊరిలో రామారావు, దేవి అనే దంపతులు ఉండేవారు. వారికి నలుగురు పిల్లలు. ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు. అయితే వారిలో చిన్న అమ్మాయి పేరు 'గిరిజ'. ఆ అమ్మాయికి చిన్నతనం లో "పోలియో" వచ్చింది. ఆమె నడవలేక పోయేది. ఆమెను చూసి తల్లిదండ్రులు, నాయనమ్మ, తోబుట్టువులు కూడా బాధపడుతూ ఉండేవారు. కానీ గిరిజను ఎలాగైనా బయటకు వెళ్లేలా చేయాలని ప్రయత్నిస్తూ ఉండేవారు. గిరిజకు పది సంవత్సరాల వయస్సు వచ్చేవరకు కూడా ఆమెను ఎత్తుకొని మోస్తూ వైద్యానికి తీసుకుని వెళ్ళేవారు. ఆ తండ్రి బిడ్డని వదిలేయకుండా ఎలాగైనా ముందుకి తానే నడిపించాలి అనే ఉద్దేశ్యంతో నాయనమ్మ కూడా ఆమె వెంటనే ఉంటూ సేవచేసేది. గిరిజ కాళ్ళకి రెండు, మూడు ఆపరేషన్స్ కూడా చేయించారు. ఆ తర్వాత ఆమె కాళ్ళకి సపోర్ట్ ఇచ్చే కృత్రిమ కాళ్ళని పెట్టి నడిపించారు. అప్పుడు గిరిజ అడుగులు వేయడం మొదలు పెట్టింది. తను రోజు వాటిని వేసుకొని ఎక్కడికైనా, వెళ్ళాలి అని కుతూహలం చూపిస్తూ ఉండేది. కానీ గిరిజకి బయటికి వెళ్ళినప్పుడు ఎలా నడుచుకోవాలో తెలిసేది కాదు. అప్పుడు తల్లి గిరిజ భావాలను అర్థం చేసుకొని ఆమెకు చదువు చెప్పిస్తూ వైద్యం చేయిస్తూ, బంధువులు, స్నేహితుల దగ్గర ఎలా నడుచుకోవాలో నేర్పించారు.

కొన్ని రోజుల తర్వాత గిరిజ బయటకు వెళ్ళడం, స్నేహితులతో ఆడుకోవడం మొదలు పెట్టింది. ఆమెను ఇంటి చుట్టుపక్కల వాళ్ళు చాలా చులకనగా చూసేవారు. మరి కొంతమంది పిల్లలు " కుంటి కులాసం ఇంటికి మోసం" అని ఏడిపించేవారు. ఆ సమయంలో ఆమె చాలా బాధపడేది. అప్పటి నుంచి తను ఎవరితో ఎక్కువగా ఉండేది కాదు. మరికొంత మంది కైతే గిరిజంటే చాలా ఇష్టం.

గిరిజకి తల్లి ఇంటి దగ్గరే ట్యూషన్ పెట్టించి ఐదవ తరగతి వరకు చదువు చెప్పించింది. ఆ తర్వాత గిరిజ నేను హైస్కూల్ కి వెళతాను నాన్న! అని తండ్రిని అడిగింది. తల్లిదండ్రులు ఆనందం తో ఆమెను ఆరవతరగతి లాలాలజపతిరాయ్ (L.L.R) హైస్కూల్ లో జాయిన్ చేశారు. వాళ్ళు ఇంటికి

కొంచెం దూరంలో స్కూల్ ఉండేది. గిరిజ స్కూల్ కి నడిచి వెళ్ళాలి. అప్పుడు తనకి కృత్రిమ కాళ్ళను తీసేసి రెండు చక్రాల్లో కర్రలు పెట్టుకొని నడిపించడం నేర్పించారు. తోబుట్టువులు తను స్నేహితులతో కలిసి స్కూల్ కి వెళ్ళేది. తన యొక్క స్కూల్ బ్యాగ్ ను వాళ్ళే మోసేవారు.

స్కూల్ రెండంతస్తుల బిల్డింగ్. అయితే 6th, 8th, 9th క్లాసులు క్రింద, 7th, 10th పైన ఉండేవి. గిరిజ ఆరవ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. 7 వ తరగతి లో గిరిజ పైకి ఎక్కలేదని గమనించి ప్రిన్సిపాల్ గారు క్లాస్ ని క్రింద పెట్టించారు. 7th పబ్లిక్ పరీక్ష ఎలా రాస్తుందో అని అందరూ అనుకున్నారు. అందులో కూడా విజయం సాధించింది. అలా మిగిలిన తరగతులను కూడా పూర్తి చేసింది. గిరిజ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కూడా విజయం సాధించింది. అందరూ ఆశ్చర్యపోయారు. ఎందుకంటే, తను చిన్నప్పటి నుండి స్కూల్ కి వెళ్ళలేదు కదా! కానీ తను మాత్రం ఎక్కడా తగ్గలేదు. తాను సాధించిన ఈ విజయం వెనుక తనకి చదువు చెప్పిన గురువులు, ఇంకా స్నేహితులు, కుటుంబ సభ్యులు అండగా ఉన్నారు.

గిరిజ 10th క్లాస్ అయిపోయింది. తను జీవితంలో ఇంకేమీ సాధించలేను అని అనుకుంది. ఎందుకంటే తన యొక్క భావాలను, బాధను అర్థం చేసుకున్న తల్లిదండ్రులు కాలేజీలో జేరుస్తారా? లేక చదువు మానెయ్ మంటారా? అని ఆలోచిస్తూ ఉండగా , తండ్రి గిరిజని పిలిచి , "ఇంటర్" కాలేజీలో జాయిన్ చేస్తాను చదువుకుంటావా అమ్మా! అని గిరిజని అడిగారు. ఆ మాట విన్న గిరిజ ఆనందానికి అంతులేదు. కానీ మరి అది computer course, english medium అమ్మా! నువ్వు చదవగలవా? ఇప్పటి వరకు తెలుగు medium చదివావు కదా! అందుకే అడుగుతున్న ! అని తండ్రి అన్నారు. ముందు కొంచెం వెనక్కి తగ్గింది. కానీ, మళ్ళీ ఆమెలో చదవాలనే పట్టుదల పెరిగింది. గిరిజ వాళ్ళ ఇంటి దగ్గర నుంచి కాలేజీ రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆమె రిక్షాలో కాలేజీకి వెళ్ళేది. ఇంటర్ మొదటి సంవత్సరం సరిగ్గా చదవలేకపోయింది. నాన్న english medium వల్ల చదవలేకపోయాను. అని చాలా బాధపడుతూ వాడిపోయిన ముఖం తో తండ్రికి చెప్పింది. అప్పుడు తండ్రి గిరిజ కి ధైర్యం చెబుతూ, మేము బ్రతికినంత కాలం నిన్ను పోషిస్తాము, ఆ తరువాత నీ కాళ్ళ మీద నువ్వు నిలబడాలి కదమ్మా! అని తండ్రి ఆమెకు భవిష్యత్తు ని గుర్తు చేసాడు. అప్పుడు గిరిజ కి చాలా భయం వేసింది. నేను పుట్టడం వల్ల అందరినీ బాధపెడుతున్నానే , అని తనలో తానే అనుకుంటూ, కంటతడి పెట్టుకునేది. తనకి భగవంతుని మీద చాలా నమ్మకం ఉండేది. తన చిన్నతనంలో తల్లి చేసే పూజలు, పండుగలు ఎలా చేయాలో నేర్చుకుంది.

దానితో పాటు వేసవి సెలవులు వచ్చినప్పుడు ఇంటిపని, వంటపని ఎలా చేయాలో తల్లి నేర్పించింది.

గిరిజ నడవలేక పోయినా అన్ని పనులు ఒక కర్ర సహాయంతో నడుస్తూ చేసేది. ఆమెను చూసి అందరూ మెచ్చుకునేవారు. గిరిజ మాత్రం చాలా భయస్తురాలు. ఆమె ముఖం ఎంతో అందంగా, అమాయకం గా ఉండేది. అప్పుడు ఆమెకు 18 సంవత్సరాలు ఉంటాయి. గిరిజ కోసం కొంతమంది రాబందుల్లా కాచుకొని ఉండేవారు. వాళ్ళ బారినుండి ఆమెను కాపాడటానికి తల్లి వల వేసి ఉంచేది. గిరిజ ని ఎవరింటికి పంపే వారు కాదు. ఎవరితోను మాట్లాడనిచ్చేవారు కాదు. "కోడి తన పిల్లల్ని" ప్రమాదం నుండి ఎలాగైతే కాపాడుతుందో తల్లి గిరిజ ని కూడా అలాగే కాపాడుకునేది.

ఇలా కొన్ని రోజులు గడిచాయి. ఆ తరువాత గిరిజ కి దేవుడు వరం ప్రసాదించాడు. ఎలాగంటే, ఆమె అన్నగారి ట్యూషన్ మాస్టారు, గిరిజ వాళ్ళ ఇంటికి వచ్చినప్పుడు "మా చెల్లిని డిగ్రీ చదివించాలని అనుకుంటున్నాము మాష్టారు గారు". అని అన్న అడిగాడు. అలాగే ప్రైవేట్ గా రాయించండి అని సలహా చెప్పారు. అప్పుడు తండ్రి గిరిజ ని అడిగాడు, వెంటనే గిరిజ ఆనందం అవధులు

దాటింది. నేను ఖచ్చితం గా డిగ్రీ పూర్తి చేస్తాను నాన్న అని తండ్రి ని హత్తుకుంది. రోజూ ట్యూషన్ కి వెళ్ళి వచ్చేది. డిగ్రీ మూడు సంవత్సరాలు కూడా పూర్తి చేసి విజయం సాధించింది. B.A పట్టా తీసుకుంది. ఆ తరువాత "గిరిజా కళ్యాణం" జరిగింది. ఆమె భర్త తో బయట ప్రపంచాన్ని చూడాలనుకుంది. కానీ భర్త మాత్రం బయటకు ఆమెను తీసుకు వెళ్ళి ప్రపంచాన్ని చూపాడు.

గిరిజ చివరికి చెప్పింది ఏమిటంటే, ఒక మనిషి లోని లోపాన్ని ఎత్తి చూపే కన్నా ఆ మనిషి లో వ్యక్తిత్వాన్ని, గుణాన్ని అర్థం చేసుకోవాలి. ఇక్కడ గిరిజ లాగా అంగవైకల్యం ఉన్న వారు చాలా వాటిల్లో విజయాలు సాధిస్తారు, కానీ ఒక సంసారం లో స్థిరపడి, పదిమందితో ఉంటూ ఎవరినీ నొప్పించకుండా ముందుకు నడవాలంటే చాలా కష్టం. లోపం ఉన్న వారి విజయం తనవరకే అంకితం. ఇక్కడ మాత్రం గిరిజ కుటుంబంలో అందరి దగ్గర విజయం సాధించింది.

# TCAE Picnic



TCAE Picnic

# వర్ణ చిత్రం



**-రిత్విక్ పల్లెకోన మరియు రాజు గాదిరాజు**

హోళీ.. రంగులు.. గులాబీ, ఆకుపచ్చ, నీలం కలగలిసిపోయి కళ్ళాపిచల్లినట్టు ఆ వెచ్చని ఉదయం సుందరయ్య కాలనీ వీధుల్ని, వీధుల్లో తిరిగేమనుషుల బట్టల్ని అలుముకుని వర్ణరంజితం చేస్తున్నాయి.

అటు ఇటు తిరుగుతున్న జనాలు కాన్వాస్ మీద కుదురుగా లేకుండా కదులుతున్న బొమ్మల్లా వున్నారు. ఈ పండుగ కాలనీ లో కుర్రకారుకిఎప్పుడూ హద్దులు లేని ఆనందం, నిర్లక్ష్య పూరిత సరదాల సమయం. అయితే, ఈ సంవత్సరం, ఇదితన కాల స్వరూపమైన కుంచెతో నలుగురు స్నేహితులకు ఒక నాందీవాక్యాన్ని రాయబోతోంది. గుణ, ప్రజ్ఞ, రోషన్ మరియు అనన్య హైస్కూ ల్ విద్యార్థులు. వారు పారదర్శకం గా తమ అంతరంగాల్ని, ధూళిధూసరితమైన పరిసరాల్ని, లేలేత మొగ్గలపైమెరిసే మంచుబిందువుల్లా ప్రతిబింబిస్తున్నారు.

గుణ తను నివశించే ఓ స్థాయి విలాసవంతమైన అపార్ట్మెంట్ కిటికీదగ్గర నిలబడి, క్రింద ఉన్న అస్తవ్యస్తమైన, అందమైన కోలాహలాన్ని చూస్తున్నాడు. ఈ రోజు కుటుంబ వ్యాపారంలో సహాయం చేయాలని అతని తండ్రి పొద్దుటే చెప్పాడు. కానీ గుణ హృదయం బయట చిందులాగేపండుగ కోసం తహతహలాడింది. అతను తమ రెడీమేడ్ బట్టల దుకాణం లో నిస్సారమైన రొటీన్ రోజు కంటే ఉల్లాస భరితమైన రోజు గా ఈ రోజు ఉండాలని కోరుకుంటున్నాడు. అతనికి ఎప్పుడు వైవిధ్యాన్ని ఆవిష్కరించగలిగే ఆర్ట్స్ మీద మక్కువ ఎక్కువ. కళా ప్రపంచంలో, చిత్రరంగం లో తాను ఎదిగి తనదైన ముద్రవేయాలనుకుంటున్నాడు. అతని కల ఎందుకో ఇప్పుడు వీధిలో ఎగురుతున్న రంగుల రేణువుల లాగ తనకీవాస్తవానికి అంటీ అంటనట్టు అనిపించింది.

ప్రజ్ఞ పరిస్థితి కొంచెం భిన్నం. ఆమె చదువు మరియు ఆశయాలలో ఆమె కుటుంబం యొక్క పూర్తి మద్ధతు ఉంది. ఆమె ఒక తెలివైన విద్యార్థిని, ఇప్పుడు సంవత్సరాంతం పరీక్షలకు సిద్ధమవుతోంది. ఆమె పరీక్షల్లో సాధించే విజయాల గురించి ఆమె తల్లిదండ్రులు ఎప్పుడూ గర్వపడేవారు, కానీ ప్రజ్ఞ వారి అంచనాల బరువును తాను తప్పించుకోలేని

నీడలా భావించింది. ఈ సెలవు రోజు, ఆమె తన ఒత్తిడి నుండి కొంత విరామం కోరుకుంది.

రోషన్ మాత్రం ఆ స్నేహితుల సమూహానికి ఒక స్వేచ్ఛా స్ఫూర్తి. అతనికి తన గిటార్ నిరంతర సహచరుడు. అతను సరదా సాహసాలకు మరియు సంగీతం పట్ల ప్రేమకు ఆ కాలనీ అంతటికి సుపరిచితుడు. అయినప్పటికీ, అతని తల్లిదండ్రులు శ్రావ్యత మరియు లయతో నిండిన జీవితం కోసం ఉవ్విళ్లూరే తన ఉత్సాహాన్ని పంచుకోలేదు. వారు సంగీతాన్ని ఒక నిరర్ధక మైన అన్వేషణగా భావించారు.

స్థిరమైన భవిష్యతునిచ్చే చదువునో లేదా మరోసాంప్రదాయ మార్గాన్నో జీవిత లక్ష్యం చేసుకోవాలని చెవిన ఇల్లుకట్టుకొని చెబుతుండేవారు. గుంపు అందరిలోకీ నిశ్శబ్దంగా ఉండే అనన్య తరచూ తన ఆలోచనల్లోనే ఓదార్పు పొందేది. ఆమె ఒక కలల విహారి, కథల బేహారి. ఆమె తల్లి తండ్రులు ప్రభుత్వ వుద్యోగం సాధించే సివిల్ సర్వీసెస్ వైపు తన గమనం సాగాలని ఆశించేవారు. వారి అంచనాల నేపథ్యంలో రచయిత కావాలనే ఆమె కలలు మసకబారసాగాయి. అయినా కానీ తాను ఇంకా చెప్పని కథల కదలికల లయకు ఆమెగుండెకొట్టుకోవటం మాత్రం ఆగలేదు.

ఆ స్నేహబృందం ఈరోజు వారు సాధారణంగా కలుసుకునే స్థానిక గణేష్ ఆలయానికి సమీపంలో ఉన్నఒక చిన్న ఉద్యానవనంలో కలుసుకోవాలనుకున్నారు. అక్కడైతే ప్రధాన వీధుల గందరగోళానికి దూరంగా పండుగను ఆనందించవచ్చు. వాళ్లు అక్కడ కలుసుకునే సమయానికి రంగులు పులుముకున్న వాళ్ళ ముఖాల్ని చూసివాళ్ళకే నవ్వు వచ్చింది. రోషన్ తన పొడుగు జులపాల జుట్టుని విదిలించగానే ఒక రంగుల మేఘం ఝుమ్మని ఎగిరింది. “అనవసరం గా బయటికకివచ్చాను”, ప్రజ్ఞ విసుక్కుంది. రోషన్ తన సహజ సిద్ధమైన వ్యంగ్య ధోరణితో, " హోలీ రోజు కూడా పుస్తకాలకి సెలవు ఇవ్వవా? పాపం పుస్తకాలు" అంటూ తన గిటార్ మీద ఒక బరువైన స్వరాన్ని పలికించాడు. ఫ్రెండ్స్ నవ్వారు. అనన్య కిమాత్రం ఈ సరదా సమయం ఎంతో బాగుంది. " ఈ రంగులు చూడండి, దేని రంగు దానికే సొంతం, ఇంకో దానితో పోలిక లేదు, ఏదోరోజు నేను వర్ణాలు - వర్ణనలు అని ఒక కథల పుస్తకం రాస్తాను".

సంభాషణ త్వరలోనే వారి కలలు మరియు ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే సవాళ్లకు సంబంధించి మాటలకు దారితీసింది. ఆర్ట్స్ లో చదువుకోవటానికి తన తండ్రి ఇష్టపడక పోవటంపై గుణ తన నిరాశను పంచుకున్నాడు. పర్ఫెక్ట్ గ్రేడ్ లను కొనసాగించడం మరియు తన కుటుంబ అంచనాలను అందుకోవడంలో ఒత్తిడి గురించి ప్రజ్ఞ మాట్లాడింది. రోషన్, స్థిరమైన వృత్తిని కొనసాగించాలనే అతని తల్లిదండ్రుల

కోరికతో సంగీతంపై తన అభిరుచిని సమతుల్యం చేయడానికి తను పడేకష్టాన్ని వెల్లడించాడు. క్రియేటివిటీ కంటే ప్రాక్టికాలిటీ పైనే ఎక్కువ ఆసక్తికనిపించే ప్రపంచంలో రచయిత్రి కావాలనేతన కోరిక గురించి అనన్య మెల్లగా చెప్పింది.

వాళ్ళ అంతరంగాల్లో ఆలోచనలు పురోగమించాయి, మాట్లాడుకుంటూ ఒకరికొకరు ఆట పట్టించుకుంటూ ఆ స్నేహితులు వీధుల్లోకి వెళ్లారు. అన్ని వైపులా పండుగ వాతావరణంతో వారి ఉత్సాహం పెరిగింది.

కొద్దిసేపటికి వారు ఒక చిన్న మార్కెట్ సముదాయం మధ్య జరుగుతున్న సాంస్కృతిక సంబరం లో తేలారు. అక్కడ స్థానిక కళాకారులూ, క్రీడా కారులు తమ పెయింటింగ్స్ , పారిశ్రామిక వ్యర్థాలతో చేసిన శిల్పాలు, జిమ్నాస్టిక్స్ లాంటివి ప్రదర్శిస్తున్నారు. కార్యక్రమం చివర్లో ఒక సంగీత నృత్య కార్యక్రమం కూడా ఉందని తెలిసింది.

ఆ పెయింటింగ్స్, శిల్పాల్ని చూస్తున్నప్పుడు గుణ కళ్ళు ఆసక్తితో వెలిగిపోయాయి. "వండర్ఫుల్, నేను కూడా ఒక రోజు నా పెయింటింగ్స్ ఇక్కడ ఎక్సిబిట్ చేస్తాను " అంటున్నప్పుడు అతని స్వరంలో సంకల్పం యొక్క స్పార్క్ ఫ్రెండ్స్ గమనించారు. "ఔను గుణా, నీ బొమ్మల్లో ప్రత్యేకత ఉంటుంది నువ్వు అనుకుంటే ఇక్కడ ప్రదర్శించటం నీకు మొదటిమెట్టు మాత్రమే, నన్ను అడిగితే నువ్వు ఆర్ట్స్ ఎంచుకోవటమే కరెక్ట్."

సంభాషణ వ్యక్తిగత లక్ష్యాల వైపు మళ్లింది. అనన్య తను వ్రాసిన కవితను పంచుకుంది. ఆమె స్నేహితులు చాలా శ్రద్ధతో విన్నారు. "ఇది చాలా బాగుంది, అనన్యా," ప్రజ్ఞ అంది. "నువ్వు ఖచ్చితంగా వ్రాస్తూ ఉండాలి."

రోషన్, ఆ ఆహ్లాదంగా నిండిన వాతావరణం తో ప్రేరణ పొందాడు, తన గిటార్ ని తీసుకొని వాయించడం ప్రారంభించాడు. ఆ నూనూగు మీసాల కుర్రాడి ఆకస్మిక ప్రదర్శన ఒక చిన్న గుంపును ఆకర్షించింది. అతని స్నేహితులు హమ్ చేస్తూ కోరస్ పాడుతూ కోలాహలం సృష్టించారు. సంగీతం ఆ గాలిని నింపినప్పుడు, రోషన్ తన జీవన మార్గాన్ని పునర్నిర్దేశించుకున్నాడు.

సూర్యుడు అస్తమిస్తున్నప్పుడు, ఐస్ క్రీం పార్లర్ లో స్నేహితులు కలిసి కూర్చున్నారు, వారి ముఖాలు ఇప్పటికీ రంగులతో అద్ది ఉన్నాయి. ఆ సాయంత్రం, అంతకుముందు ఉన్న గందరగోళానికి విరుద్ధంగా ఉంది, అది ఆ నలుగురు స్నేహితుల దృఢ చిత్తాన్నీ జీవన యవనిక మీద ప్రతిబింబిస్తూవుంది.

గుణ గట్టిగా ఊపిరిపీల్చుకున్నాడు. "మీకు తెలుసా, ఈ రోజు నాకు ఒక విషయం అర్థమైంది. భయం లేదా సందేహం నన్ను ఆపలేదు. ఆర్ట్స్

పట్ల నా అభిరుచిని అనుసరించాలనుకుంటున్నాను. "ప్రజ్ఞనవ్వింది.

"నేను నా చదువుకి, యాంక్సయిటీకి మధ్య బాలన్స్ చేసుకోవాలి. కానీ, మీతో నా కలల్ని ఆకాంక్షల్ని పంచుకోవటం నాకు సంతోషాన్నిస్తుంది." రోషన్ ఇంకా ఇలా అన్నాడు, "నేను ఏమి చేసినా సంగీతాన్ని మాత్రం ప్లేచేస్తూనే ఉంటాను. బహుశా నా తల్లిదండ్రులు చివరికి అర్థం చేసుకోవచ్చు ." అనన్య తన స్నేహితుల వైపు చూసింది, తనలో తాను మాట్లాడుకుంటున్నట్టు "నేను కూడా వ్రాస్తూనే ఉంటాను. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి అయినా సరే." ఆ రాత్రి, ఘాడంగా, ఆ చిరుప్రాయపు యువతీ యువకుల సమూహం ఒకరికొకరు తమ కలలకు మద్ధతుగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది, వారిమార్గాలు ఎక్కడికిదారితీసినా. అలా ఆ రంగుల పండుగ వసంత ఋతువు ఆగమనాన్నే కాకుండా వారివ్యక్తిగత ఆకాంక్షల వికసనాన్ని కూడా వేడుక గా జరుపుకుంది.

**ఉత్తర రంగం:**

తరువాతి కొద్దిరోజులలో, ప్రజ్ఞ, రోషన్ మరియు అనన్య తమ కాలేజీ జీవితంలో ఎంపికల గురుంచి, వారి ఫ్యూచర్ ప్లాన్స్ గురించి వారి తల్లిదండ్రులకు చెప్పారు. రోషన్ మరియు అనన్య కూడా కష్టమైనా సంగీతకారుడిగా మరియు రచయితగా కెరీర్ ను ఎంచు కోవాలనుకుంటున్నట్టు తెలిపారు. వారి తల్లిదండ్రులు మొదట వారి మాటలను అంగీకరించడానికిఇష్టపడలేదు, కానీ చివరికి వారు పిల్లల సంకల్పానికితల వంచక తప్పలేదు.

సున్నిత మనస్కుడైన గుణకి మాత్రం తల్లి తండ్రుల మనసుల్ని నొప్పించి ఒప్పించటం కష్టమైంది. కుటుంబ వ్యాపారం ఇష్టం లేకపోతే తమ కుమారుడు మెడిసిన్ చదివి విదేశాల్లో మంచి ఆదాయం వున్న వుద్యోగం లో చేరి వృద్ధిలోకి రావాలని వారి మూకుమ్మడి కోరిక. తన తల్లిదండ్రులు తన భవిష్యత్ కోసం చాలా చేసినందున గుణకి వాళ్ళని బాధ పెట్టడం ఇష్టంలేదు. ఎంత ఖర్చయినా మంచి స్కూ ల్లో చేర్పించి, మంచి బట్టలు కొని, పుట్టినరోజుకి బైక్ కూడా ఇప్పించారు. ఫైన్ ఆర్ట్స్ లో చదువుని, వృత్తిని కొనసాగించాలనుకుంటున్నట్లు వారికి చెబితే, ఆ డబ్బు అంతా వృధా అయినట్లు వారు భావిస్తారు. కానీ, తనకు నచ్చని రంగం లో పనిచేస్తే తాను రాణించలేనని గుణ తల్లిదండ్రులకు చెప్పాలని ప్రజ్ఞ, రోషన్, అనన్య ప్రోత్సహించారు. "కావాలంటేనువ్వు నన్ను ఉదాహరణ గా చూపించు, ఈ కాలనీ రాక్ స్టార్ రోషన్ చెప్పా డని చెప్పు." రోషన్ గుణని తన సహజమైన తమాషా స్వరం తో ఉత్సాహ పరిచాడు.

మరుసటి రోజు గుణ తన ఫైన్ ఆర్ట్స్ జర్నీ అప్లికేషన్ పెట్టి పేరెంట్స్ వద్ద ఇంటర్వ్యూ ఉత్తీర్ణత సాధించడానికి సిద్ధమయ్యాడు . నిద్రలేవగానే భయపడ్డాడు కానీ ఈరోజు తను ఇదిచెయ్యాల్సిందే అని అతనికి తెలుసు.

ఫ్రెష్ అయ్యాక, బ్రేక్ ఫాస్ట్ తీసుకోవడానికి కిచెన్ కివెళ్లడం ప్రారంభించాడు. "అమ్మా, ఈరోజు టిఫిన్ ఏమిటి?" ఎదోఅడగాలన్నట్టు అడిగాడు. “ప్రత్యేకంగా ఏమీ లేదు గుణా. ఉప్మా .” అతని తల్లి బదులిచ్చింది. అప్పటికేనాన్న డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని ఫోన్ చూసుకుంటూ ఉప్మా తింటున్నాడు. గుణ తన తండ్రిపక్కన కూర్చున్నాడు.

"గుణా, శ్రీనివాస్ అంకుల్ కూతురు తెలుసా? ఇప్పుడు యూఎస్ లో డాక్టర్ అయ్యింది. ఆమె యూఎస్ లో అతి పెద్దదైన అడ్వెంట్ హెల్త్ ఓర్లాండో హాస్పిటల్ లో పని చేస్తోంది. సంవత్సరానికి $150,000 సంపాదిస్తుంది." గుణ తండ్రి ఎప్పుడూ స్నేహితులను ట్రాక్ చేసేవాడు. "నీ సంగతేంటి? ." అన్నాడు.

గుణ గుండె ఆగిపోయింది. తాను ఆర్టిస్టు కావాలనుకుంటున్నానని తండ్రికి చెప్పలేకపోయాడు. చెబితే అతని తండ్రికలలు ఈ క్షణమే చెదిరిపోతాయి. కానీ అతనికి తన స్నేహితుల మాటలు గుర్తుకు వచ్చాయి. ఇప్పుడు చెప్పక పోతే ప్రజ్ఞ, రోషన్, అనన్య తనను ఒక పిరికి వాడిగా చూస్తారు. అదీ కాకుండా ఫైన్ ఆర్ట్స్ స్కూల్ కి అప్లై చెయ్యాలంటే ఇంకో రోజైనా చెప్పక తప్పదు.

“నాన్న, నేను మీకు ఒక విషయం చెప్పా లనుకుంటున్నాను." గుణ అన్నాడు. తండ్రి ప్రశ్నార్థకం గా చూసాడు. "నేను..నేను...నేను, ఆర్టిస్ట్ అవ్వాలనుకుంటున్నాను."

ఒక్క క్షణం నిశ్శబ్దం ఆవరించింది. గుణ వాళ్ళ అమ్మ అతని వైపు తిరిగిచూసింది. తండ్రికూడా అతని కళ్లలోకి సూటిగా చూశాడు. ఆ అర క్షణానికే వాళ్ళు ఒక గంట సేపు తనవైపు చూసినట్టు అనిపించింది గుణకి.

"ఇదెప్పటి నుంచి? ఆర్టిస్ట్ అయి ఏమి సాధించాలనుకుంటున్నావు? నువ్వు సైన్స్ చదువుతావనుకుంటున్నాను! " గుణ వాళ్ళ నాన్న చిన్నగా నుదురు పై నిమురుకుంటూ స్థిరంగా అడిగాడు. "ఆరో తరగతి నుండి, నాన్న." ఈపాటికి గుణ కూడా చిన్నగా నలిగిపోతున్నాడు. అతని ముఖంలో చిరు చెమట్లు పడుతున్నాయి. “సిక్స్త్ గ్రేడ్ లో మాకు ఇచ్చిన ఒక ఆర్ట్ ప్రాజెక్ట్ నుండినాకు ఆర్ట్స్ అంటేఇష్టం పెరిగింది. నేను దాని కోసం గంటలు గడిపాను, గుర్తుందా?" గుణ నాన్న మంచినీళ్లు తాగాడు. "నాకు ముందే ఎందుకు చెప్పలేదు?" గుణ తల దించుకున్నాడు. “మీరు నన్ను డాక్టర్ కావాలని కలలు కన్నారు. నేను మీ ఫీలింగ్స్ ని

గాయపరచాలని లేదా మిమ్మల్ని నిరాశపరచాలని అనుకోలేదు."

గుణ వాళ్ళ నాన్న తన అద్దాలు తీసి చెక్క బల్ల మీద మెల్లిగా పెట్టాడు. కొంచెం సేపు మౌనం గా వున్న తరువాత "గుణా!," అతని నాన్న మెల్లగా మాట్లాడాడు, "నేను నువ్వు గొప్ప డాక్టర్ అవుతావని కలలు కన్నాను, కానీ నువ్వు నీ జీవితాన్ని ఎంచుకోవడం నా ఇష్టమా? నీకు నేను తండ్రిగా గైడ్ గా మాత్రమే ఉండగలను. ఇప్పుడు నువ్వుచిన్న పిల్లాడివి కాదు. నీ కోరిక అదే అయితే సరే. నువ్వు నీ ఇంట్రెస్ట్ తో గొప్ప ఆర్టిస్ట్ గా ఎదిగితేనా కొడుకు తనకు నచ్చిన పని చేస్తున్నాడని తండ్రిగా నాకు కూడా గర్వంగానే ఉంటుంది. ఇప్పుడు నువ్వు ఆర్టిస్ట్ అవ్వాలనుకుంటున్నావు. సరే, కానీ ఆసక్తి మాత్రమే సరిపోదు, ప్రణాళికాబద్ధంగా పరిశ్రమించాలి. ఏమి చేయాలో, ఎలా చెయ్యాలో తెలుసుకుంటూ, పోటీలకి ప్రయత్నిస్తూ నీ వంతు ప్రయత్నం చేసి చూపించు, నాకేమి అభ్యన్తరం లేదు. ఇంకో పదేళ్లలో నన్ను అందరూ ఫేమస్ ఆర్టిస్ట్ గుణ తండ్రిగా పిలవాలి, సరేనా!" తండ్రిచిన్నగా నవ్వుతూ అన్నాడు. అప్పటివరకు ఆ తండ్రీకొడుకుల సంభాషణ వింటూ స్థాణువుగా నిల్చుండిపోయిన తల్లి అదే సమయంలో ఊపిరి పీల్చుకుని అయోమయం గా నవ్వుతూ చట్నీ తీసుకు రావటానికి వెళ్ళింది.

"థాంక్స్ నాన్నా, థాంక్స్". తన గొంతు తనకే బిగ్గరగా వినిపించింది. ఇప్పుడేవస్తా అమ్మా." గుణ ఈ విషయం తన స్నేహితుల పంచుకోవటానికి ఇంట్లో నుండి బయటకు పరుగెత్తాడు.ఊరంతా వసంతం తెచ్చిన పచ్చదనం తో కొత్తపూల పరిమళంతో వాతావరణం కొంగొత్తశోభను సంతరించుకొంది.

## బుజ్జి కథ



**- చేబోలు సత్య ఆదిత్య**

*(గోదావరి నది దగ్గర, తెల్లవారుజామున)*

బుజ్జి, గోదావరి దగ్గర కాళ్లు నీటిలో పెట్టుకుని సూర్యోదయాన్ని చూస్తూ కూర్చుంది . రేపటి పరీక్ష గురించి ఆలోచిస్తూఉంది.

బుజ్జి: "అమ్మా , నా కోసం లడ్డు చేసావా? ప్రతి పరీక్షకు ముందు నేను తింటాను కదా, గుర్తుంది కదా?"

అమ్మ (నవ్వు తూ): " బుజ్జి !. నేను మరచిపోతానా ? ఆ లడ్డు నీ అదృష్టం కదా!" బుజ్జి నవ్వు కుంటూ సూర్య

కిరణాలను ఆనందంగా అనుభవించింది, తల్లి చేసిన లడ్డు తినే ఆలోచన తియ్యదనాన్ని ఊహించింది.

(తరువాతి రోజు ఉదయం)బుజ్జి పరీక్షకు వెళ్ళడానికి రెడీ అవుతోంది. కానీ వంటగదిలో అమ్మ కనిపించడం లేదు. వెంటనే నాన్న వచ్చా డు.

నాన్న: "అమ్మ, అత్తయ్య ఊరికి వెళ్లి పోవాల్సి వచ్చింది బుజ్జి. త్వర త్వరగా వెళ్లాల్సి వచ్చింది"

బుజ్జి (ఆశ్చర్యంగా): "ఏమిటి? మరి నా లడ్డు? అమ్మ ఇంకా తయారు చేయలేదా ?"

నాన్న : "మరచిపోయిందేమో బుజ్జి...."

బుజ్జి నిరాశగా మొహం పెట్టింది. లడ్డు అనేది సింపుల్ కాదు, పెద్దమ్యాటరే. అది లేకుండా పరీక్ష రాయడం అంటే పెద్దప్రమాదం.

బుజ్జి : "ఇప్పుడు ఏం చేస్తానో!"

బుజ్జి : "నాన్న , అత్తయ్య ఊరికి వెళ్ళి లడ్డు తెస్తావా? ఇంకో 30 నిమిషాలు మాత్రమే ఉంది."

నాన్న: "... అక్కడికి వెళ్తే, మనం వచ్చేసరికి పరీక్ష అయిపోతుంది బుజ్జి!"

బుజ్జి : "అయ్యో !"

బుజ్జి (మెల్లగా): "సరే... నేను మేనేజ్ చేస్తాను."

(పరీక్ష హాల్ లో)

బుజ్జి తన స్థానంలో కూర్చొ ని పెన్సి ల్ పట్టుకుని ఉంది, తన దృష్టి మాత్రం తలుపు మీదే

బుజ్జి (ఆలోచిస్తూ): "లడ్డూ లేకుండా నేను ఎలా రాయగలను? ఏదైనా మరచిపోతానేమో!"

పరీక్ష మొదలు కావడానికి సెకండ్స్ మాత్రమేఉన్నా యి. తలుపు ఒక్కసారిగా తెరుచుకుంది. నాన్న పరుగులు తీస్తూ, చేతిలో ఏదో పట్టుకుని వచ్చా డు.

నాన్న (తన చేతిలో ఒక ప్యా కెట్ చూపిస్తూ): "బుజ్జి! నీ లడ్డు!"

బుజ్జి ఆశ్చర్యపోతూ తన కళ్ళను పెద్దగా చేసింది. తాను ఆశ్చర్యంగా నాన్న దగ్గరికివెళ్ళి ంది.

బుజ్జి: "నువ్వే చేసావా లడ్డు?"

నాన్న ( నవ్వు తూ): "నేను కాదమ్మా , ఇంట్లో ఒక రహస్య జాడిలో దొరికింది."

బుజ్జి పెద్దగా ఆశ్చర్యపోయింది.

బుజ్జి : "రహస్య జాడి?"

నాన్న తన చమత్కారాన్ని చూపిస్తూ కొద్దిగా నవ్వాడు, కానీ ఏమీ చెప్పలేదు. నిజానికి, లడ్డూ నాన్నే చేసాడు, కానీ......బుజ్జి కి తెలీదు.

(సాయంత్రం, అమ్మ ఇంటికి వచ్చినప్పుడు)

బుజ్జి తన అమ్మ వద్దకు పరుగెత్తి, ఆమెను కౌగిలించుకుంది.

బుజ్జి (ఆనందంగా): "అమ్మా , లడ్డు చేసినందుకు చాలా థాంక్స్ ! పరీక్ష చాలా బాగా రాసాను!"

అమ్మ (ఆశ్చర్యం తో): "లడ్డు? బుజ్జి, నేను... "

అమ్మ ఏదో చెప్పబోతుండగా, నాన్న అటువైపునుంచి అడ్డుపడుతూ....


నాన్న : "ష్ !!"

అమ్మ నవ్వింది , ఏం జరిగిందో అర్థం చేసుకుంది. ఆమె బుజ్జి తల నిమిరింది.

అమ్మ (నవ్వు తూ): "నీకు లడ్డు నచ్చినందుకు నాకు చాలా సంతోషం బుజ్జి."

IN LOVING MEMORY

# Dr. Venugopal Rao Puttagunta



1934 – MARCH 14TH 2025

## SHRADHANJALI

**తెలుగు బడి - Telugu Badi**

**Telugu School of Edmonton**

**#104, 3907-98 Street, Edmonton, AB T6E 6M3**

ఇరవై వసంతాలు పూర్తి చేసుకున్నమనందరి తెలుగు బడి

ఎడ్మొంటన్ తెలుగు పాఠశాల గత 20 సంవత్సరాలుగా తెలుగు భాషను పరిరక్షించి, ప్రోత్సహించేందుకు అంకితమై ఉంది. ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ బరాడి, వివేక్ వేముల మరియు అభిరుచి కలిగిన స్వచ్ఛంద ఉపాధ్యాయుల బృందం నాయకత్వంలో, ఈ పాఠశాల తెలుగు భాష మరియు సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించేందుకు నిబద్ధతతో సేవలందిస్తోంది. పాఠశాల యొక్క ప్రధాన లక్ష్యం యువ తరం తెలుగుతో అనుసంధానమై ఉండేలా వారి మాతృభాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం. విద్యార్థులు వినడం, మాట్లాడటం, చదవడం, వ్రాయడం ద్వారా తేనె లాంటిదైన తెలుగునునేర్చుకునేలా ప్రోత్సహించబడుతున్నారు.

20 సంవత్సరాల క్రితం కొంతమంది స్వచ్ఛంద సేవకులచే మన పాఠశాల ప్రారంభించబడింది. 2005లో ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ సభ్యులచే పునరుద్ధరించబడింది. ప్రస్తుతం 70 మంది విద్యార్థులు, 6 గ్రేడ్ స్థాయులు, 3 నుండి 14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులతో కొనసాగుతోంది. అంతేకాక, పట్టభద్రులైన విద్యార్థులకు సహాయ ఉపాధ్యాయులుగా సేవలు అందించే అవకాశాన్ని కల్పించడం ద్వారా వారు తమ మాతృబాష లో ఉన్న మరిన్ని ఆసక్తికరమైన విషయాలను నేర్చుకుంటున్నారు. అన్ని తరగతుల పాఠ్య ప్రణాళికలు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల విలువైన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పునఃసమీక్షించబడుతున్నాయి.

ప్రతి శనివారం సాయంత్రం 3:30 నుండి 5:30 గంటల వరకు Alberta Hindi Parishad, Edmonton లో తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఇతర నగరాల్లో నివసిస్తున్న గురువులు కూడా ఆన్లైన్ ద్వారా కొన్ని తరగతులు తీసుకుంటున్నారు. తరగతుల అనంతరం 20 నిమిషాల అసెంబ్లీ సమయం ఉంటుంది. ఈ సమయంలో విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకోవడం, పద్యాలు/ శతకాలు/శ్లోకాలు పాడటం, కథలు చెప్పడం, సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలుగులో

తెలియజేయడం ద్వారా భాషపట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారు..

అష్టావధానం, ఏకపాత్రాభినయం, గణేశ విగ్రహ తయారీ, ముగ్గుల పోటీలు వంటి కార్యక్రమాలలో తెలుగు పాఠశాల విద్యార్థుల పాల్గొనుట మీరు చూస్తున్నారు. ఇది మన యువతరం మరియు మన వారసత్వాన్ని కలుపుతున్న విజయానికి నిదర్శనం. అలాగే భాషా నైపుణ్యాలు, ప్రవర్తన, హాజరులో మెరుగైన ప్రదర్శన చూపిన విద్యార్థులను వారి పట్టభద్రుల రోజున పురస్కారాలతో గౌరవిస్తాము.

2007-08 సంవత్సరాలనుండి ఇంటర్నేషనల్ హెరిటేజ్ లాంగ్వేజ్ అసోసియేషన్ సభ్యులుగా కొనసాగుతున్నాము. ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. మన పాఠశాలకు మద్ధతునందిస్తున్న ప్రతి ఒక్కరి సహాయంతో, మరీ ముఖ్యంగా సేవాకర్త లైన గురువుల నిరంతర కృషితో, ఎడ్మోంటన్ తెలుగు పాఠశాల భవిష్యత్తులోనూ భాషా, కళల అనుసంధానానికి నిలబడి ఉంటుందని మేము నమ్ముతున్నాము. మరిన్ని వివరాల కోసం డా. ప్రవీణ్ బరాడి (pbaradi3@arciglobal.com) లేదా వివేక్ వేముల (vvivekanand@hotmail.com) ను సంప్రదించండి.

## పుష్పక విమానం




**సేకరణ :రిత్విక్ పల్లెకోన**

**(తెలుగు స్కూల్ ప్రాజెక్ట్)**

వాల్మీకి మహాకవి రామాయణం లో వివిధ కాండలలో, వివిధ సన్నివేశాలలో విమానాల ప్రస్తావన వచ్చిందో మహర్షి వివరించారు.

**పుష్పక విమానం:**

పుష్పక విమానం భారతీయ పురాణాలలో ప్రస్తావించబడ్డ, గాలిలో ఎగరగలిగే ఒక వాహనం. పుష్పక విమానం మేలిమి బంగారంతో, మణులతోను, వజ్రములతోను చిత్రముగా నిర్మించబడినది. వేల కొలది భూత గణములు దేవ గణముల ను ఆ

విమానము మోసినట్లు దాని వెలుపలి భాగమున శిల్పములు చెక్కబడినవి.

**పుష్పక విమానం ప్రయాణం:**

పుష్పక విమాన నిర్మాణము సాటి లేనిది. దేవశిల్పి అయిన విశ్వకర్మ, బ్రహ్మదేవుని కొరకై ఈ దివ్య విమానాన్ని నిర్మించాడు. కుబేరుడు తీవ్రమైన తపస్సు చేసి బ్రహ్మ వద్దనుండి ఆ విమానాన్ని కానుకగా పొందాడు. రావణుడు తన పరాక్రమంతో కుబేరుని జయించి దాన్ని తన వశం చేసుకొన్నాడు అని పురాణాలలో చెప్పబడింది.

**వేగం:**

పుష్పక విమానం గంటకు 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. మహర్షి భరధ్వాజుడు రచించిన వైమానిక శాస్త్రం ప్రకారం త్రేతా యుగంలో విమానాలు మాం త్రి క శక్తితో నడిచేవి. పుష్పక విమానాన్ని శక్తివంతం చేయడానికి ఇలాంటి శక్తిని ఉపయోగించారనని అనేక సిద్ధాంతాలు ఉన్నాయి లక్షణాలు:

పుష్పక విమానం ఒక ప్రత్యేక లక్షణాన్ని కలిగి ఉంది, ఇది చాలా ప్రజాదరణ పొందింది, ఇది వీలైనంత ఎక్కువ మందికి సరిపోతుంది. వ్యక్తి ఒక సీటులో కూర్చున్నప్పుడు, ఆ వ్యక్తి ఆ సీటుపై ఒత్తిడి తెచ్చి, మరొక సీటు కనిపిస్తుంది. అందులో కూర్చున్న వారి ఆలోచనలను అనుసరించి మనస్సులో అనుకున్న ప్రదేశానికి వెళ్ళగలవు, ఇది GPS లాగ పని చేస్తుంది.

**పోలికలు:**

ఈ విమానానికి అసలైన విమానం రెక్కలు ఉండేవి, మరియు విమానం వలె పక్షి లాంటి శరీరం ఉండేవి . మరే ఇతర విమానానికి ఇటువంటి ఆకారం లేదు**.**

**సారాంశం:** పుష్పక విమానానికి చాలా ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. మరియు దానికి చాలా మంచి నేపథ్యం ఉంది.

## త్రిపుర విమాన సేకరణ

**-ఆషితా గూడూరు**

**(తెలుగు స్కూల్ ప్రాజెక్ట్)**

పరిచయం: విమానం అంటే ఆకాశంలో తక్కువ సమయంలో ఎక్కువ దూరం ప్రయాణానికి అనుకూలంగా ఉండే ప్రయాణ సాధనం లో ఒకటి.

పూర్వం ప్రయాణికులు ఎక్కువగా రథాలను ఉపయోగించేవారు. ఆ రథాలు ఆ రోజుల్లో స్వర్గలోకం నుంచి భూలోకానికి వచ్చే విధంగా ఉండేవని వాల్మీకి మహర్షి చాలా

సందర్భాలలో చెప్పారు. అలాంటి ఒక విమానమైన త్రిపుర విమానము గురించి నేను చెప్పబోతున్నాను.

**విమాన పరిచయం:** త్రిపుర విమానము అంటే మూడు పురములో నింగి, నేల మరియు నీరు యందు తన నిర్మాణాన్ని ఆ ఆవరణానికి అనుకూలంగా మార్చుకుంటూ ప్రయాణిస్తుంది. భూమిపై చక్రాలతో నడవగలదు. ఆ చక్రాలకు ఉన్న రంధ్రములలో తీగలు అమర్చారు

అవి కొన్ని ఆమ్లాలు మరియు సౌర ఫలకాలు తో సౌర శక్తి ని విద్యుత్ శక్తి గా మార్చి ఇంధనముగా చేసుకుని ప్రయాణిస్తుంది. దీనికి బ్రేకులు మరియు వేగాన్ని మార్చుకోగల యాక్సిలరేటర్ కూడా నిర్మించారు. ఆకాశంలో ఎగరడానికి అనుకూలంగా పాదరస ఆధారమైన ఇంజన్ ను నిర్మించారు. ఆకాశంలో వ్యతిరేక గురుత్వాకర్షణ తో ఎగరడానికి ఈ విమానంలో 'గణప' యంత్రాన్ని ఉపయోగించారు. నీటి లోపల ఈరోజు ఉన్నటువంటి జలంతర్గామి లాగా ఏర్పాటు చేశారు. అందువలన నీటిపై తేల గలదు మరియు నీటి లోపల మునిగి ఉండి కూడా ప్రయాణించగలదు త్రిపుర విమానమును అతి కాంతివంతమైన త్రినేత్ర లోహములచే నిర్మించబడినది.

త్రినేతి లోహము యందు జ్యోతిష్మతి,కాంతిమిత్ర , వజ్రముఖతం కన, స్రాపరిక రుచిక మరియు మాండలిక వంటి లోహాల తో తయారు చేయబడినది.

**పరిమాణాలు:**


త్రిపుర విమానాన్ని మూడు అంతస్తులుగా నిర్మించారు మొదటి అంతస్తు: 100 చదరపు అడుగుల వెడల్పు, 3 చదరపు అడుగుల ఎత్తు, 8 చదరపు అడుగుల పొడవు. రెండవ అంతస్తు: 80 చదరపు అడుగుల వెడల్పు తో నిర్మించారు. క్రింద భాగమైన మూడవది 5 చదరపు అడుగులు పొడవు పడవలాంటి ఆ ఆసక్తికరమైన వాస్తవాలు: ఈ త్రిపుర విమానము వాయు వేగం తో ప్రయాణించగలదు. ఇది త్రినేత్రుడు అయినటువంటి శివుని విమానం అని కూడా అంటారు. నాలుగవ శతాబ్దంలో "భరద్వాజ" ముని రచించినటువంటి "వైమానిక శాస్త్రం" లో ఈ విమానాలు ఎలా నడపాలో, ఎలా ఎక్కువ సమయం అనుకూలంగా చాలా దూరం వెళ్ళవచ్చో వివరించారు.

ఈ విమానానికి ఇంకొక ప్రత్యేకత ఉంది. అది ఏమిటంటే, శూన్యం నుంచి సౌర శక్తి విద్యుత్తు ఉపయోగించి శత్రువులకు కనపడకుండా మాయమైపో గలదు. ఇప్పటి గూడచారి విమానాలకు ఉన్నటువంటి ప్రత్యేకత,

అప్పటి త్రిపుర విమానానికి ఉంది. గణప యంత్రానికి దగ్గరగా ఉండేటువంటి "డ్రైగ్లోక్" అనే యంత్రాన్ని హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధం లో ప్రయత్నించారు అని కూడా నా పరిశోధన లో తెలుసుకున్నాను. ఈ మూడు అంతస్తుల విమానము బహుళ శక్తి సౌర విద్యుత్తు తో నడిచే ప్రస్తుత "బ్లింప్" వంటి సాంకేతికతకు దగ్గరగా ఉంది. ప్రస్తుతము మనకు తెలిసిన నికోలా టెస్లా ఇటువంటి గణప యంత్రంలో భాగంగా మనము చెప్పుకోవచ్చు.

**ముగింపు:** ఇటువంటి విమానాల గురించి, కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే తెలియ చేసినటువంటి వాల్మీకి మహర్షి కి కృతజ్ఞతలు. అటువంటి విమానాలను రామాయణం కాలంలోనే చూసిన మన భారతీయతత్వం, మన భారతీయులు చాలా గొప్పవారు.కారంతో నిర్మాణం చేశారు.

# ఆర్యభట్ట




**సేకరణ: Akhil Ramanadham**

**(తెలుగు స్కూల్ ప్రాజెక్ట్)**

**పరిచయము:**

మన భారతదేశం ఎంతో మంది శాస్త్రవేత్తలకి, ఎంతో మంది వైజ్ఞానికులకి అనేక మైన ప్రాచీన మహర్షులకి పుట్టినిల్లు. అటువంటి వారిలో ఖగోళ, గణిత శాస్త్రాలలో అగ్రగణ్యుడు ఆర్యభట్ట.

ఈయన రచించిన ఆర్యభట్టీయం, ఆర్యసిద్ధాంతం, సూర్యసిద్ధాంతం, ఖగోళధ్యానం, సంస్కృత గణిత సంఖ్యాశాస్త్రం చాలా ప్రాచుర్యం చెందాయి.

ఇవేకాకుండా, గణితశాస్త్రం లో ముఖ్యమైన విలువగా చెప్పబడుతున్న "పై " విలువని అయన కనుకున్నట్లుగా చెప్తారు.

ఆర్యభట్ట Sine, Cosine, Versine మరియు Inverse Sine కనుగొన్నారు. అతను వాటిని

జ్యా, కోజ్య, ఉత్క్రమ జ్య మరియు ఓట్క్రమ్ జ్య అని ఆయన గ్రంథం లో పేర్కొన్నారు.

భారతదేశ తొలి కృత్రిమ ఉపగ్రహానికి ఆయన పేరుపెట్టి భారతీయు లు తమ కృతజ్ఞతను తెలియజేసారు.

ప్రపంచానికి "సున్నా" విలువని తెలియజేసిన మహనీయుడు ఆర్యభట్ట.

**కాలం:** ఆర్యభట్ట ఆధునిక బీహార్‌లోని పాట్నాలో (కుసుమపురం) జన్మించాడు. అతను దాదాపు 425-550 ADలో జీవించాడని అంచనా.

ఆర్యభట్ట నలంద యూనివర్శిటీ విద్యార్థి గా ఉండి, తర్వాత నలందా విశ్వవిద్యాలయానికి అధ్యాపకులుగా పనిచేసారు.

**రచనలు:** ఆర్యభట్ట ఖగోళ శాస్త్రం, గణిత శాస్త్రంలో అనేక రచనలు చేసినప్పటికీ, ఆర్యభట్టీయం చాలా ప్రాముఖ్యత చెందినది. ఈ రచనలో గణితం మరియు ఖగోళ శాస్త్రం ప్రస్తావించబడ్డాయి.

**ఖగోళ శాస్త్రం:** భూమి నీడ చంద్రుని మీద పడడం వల్లే గ్రహణాలు వస్తాయని, రాహు కేతువులు అనేవి నిజంగా లేవని వాదించాడు. కానీ అతని వాదనను అప్పట్లో ఎవరూ నమ్మలేదు.

భూమి గుండ్రంగా ఉందని ఆర్యభట్ట చెప్పారు. చంద్రునిపై భూమి నీడను చూసి ఈ విషయాన్ని ఆయన నిర్ధారించారు

భూమి ఆకారం గోళాకారంగా ఉందని, ఆనాడే తన గోళాధ్యాయంలో నిర్వచించారు.

మన గ్రహాల యొక్క ప్రకాశం స్వయంప్రకాశం కానే కాదని, అది కేవలం సూర్యకాంతి పరివర్తన వలన వచ్చినదని చెప్పారు.

భూమి తన చుట్టూ తాను తిరగటానికి (భూభ్రమణం) పట్టే సమయం 23 గంటల, 56 నిమిషాల, 4.1 సెకనులుగా లెక్కగట్టారు.

**గణిత ఆవిష్కరణలు:** pi విలువ - ఆధునిక విలువకు ఆర్యభట్ట యొక్క అత్యంత సమీప విలువ (3.1416). మన నిత్య జీవితం లో వాడుతున్న “0” ని కూడా ఆర్యభట్ట కనిపెట్టాడు.

**Trigonometry యొక్క ఉపయోగం:**

అతను గ్రహణం సమయంలో సూర్యుడు మరియు చంద్రుల స్థానాలను మరియు వాటి కోణాలను కొలిచాడు. Trigonometry ఉపయోగించి అతను భూమి చుట్టుకొలతను అంచనా వేసాడు. అదే పద్ధతిని ఉపయోగించి, అతను పర్వతాల ఎత్తులను కూడా లెక్కించగలిగాడు. కనుక్కున్నారు.

**<u>బీజ గణితం (Algebra) యొక్క ఉపయోగం</u>**:

ఆర్యభట్ట భూమి తన అక్షం మీద తిరుగుతుందని భావించాడు.


### <u>భారతీయ శాస్త్రవేత్తలు vs. విదేశీ శాస్త్రవేత్తలు</u>

| Aryabhata | Others |
|---|---|
| ఆర్యభట్ట 499లో Algebra కనుగొన్నాడు. | ఆర్యభట్ట రచనలను ఉపయోగించి Al-Khwarizmi దీనిని 825లో మెరుగుపరిచాడు. |
| ఆర్యభట్ట 5వ శతాబ్దంలో మనం నేడు ఉపయోగించే ఆధునిక '0' ని కనిపెట్టాడు. | పిసాకు చెందిన Leonardo 1202లో యూరోపియన్ గణితంలో '0' ని ప్రవేశపెట్టాడు |
| ఆర్యభట్ట 499లో piని లెక్కించడానికి దగ్గరగా వచ్చాడు. | 1220లో Fibonacci కూడా అదే ప్రయత్నం చేశాడు. |

**క్షేత్ర గణితం (Geometry) యొక్క ఉపయోగం**:

ఆర్యభట్టు ఖగోళ శాస్త్ర వ్యవస్థను ఔదాయక వ్యవస్థ అంటారు. గ్రహాల కక్ష్య దీర్ఘవృత్తాకారంలో ఉందని మరియు వృత్తాకారంలో లేదని కూడా అతను నమ్మాడు. భూమి చలనం వల్లనే నక్షత్రాల గమనం జరుగుతుందని కూడా భావించాడు. చంద్రుడు సూర్యుని కాంతి వల్ల ప్రతిబింబిస్తాడని ఆర్యభట్ట పేర్కొన్నాడు.

## దేవాలయాల అంతర్గత శాస్త్రీయ కారణాలు




**Girishma Ramireddi**

**(తెలుగు స్కూల్ ప్రాజెక్ట్)**

నా పేరు గిరీష్మ. నేను ఎడ్మోంటన్ తెలుగు బడి గ్రూప్ 4 లో ఉన్నాను. మా టీచర్ పేరు జ్యోతి నేను ఆలయ నిర్మాణ శాస్త్రం గురించి

కొన్ని ఆసక్తికరమైన విషయాలు share చేస్తాను.

మీకు తెలుసా దేవుడి విగ్రహాన్ని నిర్మించడానికి రాగిని ఎందుకు ఉపయోగిస్తారు?

చాలా దేవాలయాలలో దేవుడి ప్రతిమను రాగి పలకపై నిర్మిస్తారు. ఈ రాగి పలకలు దాని అయస్కాంత తరంగాలను ఆకర్షిస్తాయని ఎక్కువుగ నమ్ముతారు. అయస్కాంత మరియు రేడియో తరంగాలను ఆకర్షించే సామర్థ్యం కారణంగా రేడియో తరంగాలనుండి రక్షించడానికి రాగి అత్యంత విశ్వసనీయ పదార్థం

**గుడి గంట ప్రాముఖ్యత:**

హిందూ దేవాలయాలలోని గంటలను కాడ్మియం, లెడ్, కాపర్, జింక్, నికెల్ క్రోమియం మరియు మాంగనీస్‌తో సహా అనేక లోహాలతో రూపొందించబడ్డాయి. ఈ 5 లోహాలు పంచ భూతాన్ని సూచిస్తాయి. గంటను మ్రోగించిన తర్వాత మీ ఎడమ మరియు కుడి మెదడు కలిపి ఒక ప్రత్యేకమైన ధ్వనిని తయారు చేస్తుంది.

మీరు బెల్ మ్రోగించిన క్షణంలో బెల్ కనీసం 7 సెకన్ల పాటు పదునైన ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది. ఈ ధ్వని మన శరీరంలోని ఏడు హీలింగ్ సెంటర్లు లేదా చెకర్స్ కు మంచిది.

**మనం గుడిలో చెప్పులు లేకుండా ఎందుకు నడవాలి?**

పురాతన కాలంలో దేవాలయాలు నిర్మించబడ్డాయి, ఆలయ మధ్యలో నేల ఈ సానుకూల ప్రకంపనలకు మంచి కండక్టర్‌గా ఉంటుంది. అవి మీ పాదాల గుండా శరీరానికి వెళ్ళేలా చేస్తాయి. కాబట్టి మీరు కోర్ సెంటర్‌లోకి ప్రవేశించేటప్పుడు చెప్పులు లేకుండా నడవడం అవసరం.


**ప్రకాశం మరియు ధ్యానం:**

మీరు గుడిలో ధ్యానం చేసినప్పుడు మీ చుట్టూ చాలా ప్రకంపనలు ఉంటాయి కానీ మీరు ఆలయం వెలుపల ధ్యానం చేసినప్పుడు మీ చుట్టూ ప్రకంపనలు వస్తాయి కానీ మీరు ఆలయంలో పొందేంతగా ఉండదు. మీరు మీ హృదయంతో ధ్యానం చేయండి, తద్వారా మీరు మీ చుట్టూ ఉన్న ప్రకంపనలు లేదా ప్రకాశం పొందవచ్చు. మీలో ఉన్నసానుకూల శక్తిని మీరు అనుభవించవచ్చు.

**ఆక్యుపంక్చర్**

మనం టెంపుల్ ఫ్లోర్‌లో షూస్ లేకుండా నడిస్తే అది మీ పాదాల మీద పడే ఒత్తిడి నాడీ వ్యవస్థను పెంచుతుంది.

# భారతీయ వాస్తుశిల్పులు/ నిర్మాణవేత్తలు



**సేకరణ: సుహాస్ కొవ్వాడ**

**(తెలుగు స్కూల్ ప్రాజెక్ట్)**

మనిషి మనుగడ ప్రారంభించిన తర్వాత చెట్ల కింద, కొండ గుహలలోను నివసించే వాడని విన్నాము. ఆ రకం గా ఉండేమనిషి, చెట్లునుంచి కలపను, కొండ గుహలనుంచి రాళ్ళ ని తీసుకొనే వాడు అని చరిత్ర. అయితే, అధేవిధంగా మన పాత తరాలు అద్భుతమైన కట్టడాలను నిర్మించారు అని చెప్పుడానికి చాలా నిదర్శనాలు ఉన్నాయి. వారిలో మయుడు, విశ్వకర్మలను కూడా గొప్ప architects గా చెప్తారు. అటువంటి గొప్పవారు కట్టిన కట్టడాలను గురించి చెబుతాను.

**విశ్వకర్మ:** గురువు విశ్వకర్మని దేవతల architect గాను, మయుడుని అసురుల architect గాను మనకి పురాణాలలో చెప్పారు. విశ్వకర్మ ఇంద్రప్రస్థం, స్వర్గం, లంక మరియు ద్వారక నిర్మించారు. మయ వాస్తుశిల్పి మయసభ మరియు త్రిపురలను నిర్మించాడు.

**విశ్వకర్మ కట్టడాలు:** లంకానగరం

వాల్మీకి మహర్షి తన సుందరకాండ పుస్తకంలో పర్వతాలు, జలపాతాలు, సుగంధ పూల చెట్లు మరియు సరస్సులతో కూడిన లంక నగరం యొక్క అందాన్ని వివరించాడు.

**రామసేతు:** పురాతన చరిత్ర ప్రకారం, శ్రీరాముడు, వాస్తుశిల్పి విశ్వకర్మ మార్గదర్శకత్వంతో రామసేతు అనే వంతెనను నిర్మించాడు. శ్రీలంక నగరం రామేశ్వరం మధ్య నిర్మించిన రామసేతు వంతెనను మనం ఇప్పటికీ చూడవచ్చు. రామ సేతు-త్రేతా యుగము, రామ సేతు-ఇప్పుడు (satellite image)

**ద్వారక:** పురాణాల ప్రకారం శ్రీకృష్ణ భగవానుడు ద్వారకా నగరాన్ని నిర్మించాడు. నేటికీ మనం పేడ్ ద్వారకను సందర్శించవచ్చు.

ద్వారక -ద్వాపరయుగం పేడ్ ద్వారక

**మయుడు కట్టడాలు ప్రాముఖ్యత:**

**మయ సభ:** మాయాసురుడు ప్రసిద్ధ అసుర రాజు మరియు గొప్ప వాస్తుశిల్పి. అతను

రావణుడి మామ. పురాణాల ప్రకారం అతను మాయసభ మరియు త్రిపుర నగరాన్ని నిర్మించాడు. మహాభారత కథల ప్రకారం మయుడు మయసభను నిర్మించి పాండవులకు ఈ అద్భుతమైన రాజభవనాన్ని బహుమతిగా ఇచ్చాడు. మయుడు చిత్ర విచిత్రమైన భవన నిర్మాణంలో నీటికి బదులు ఇంద్రనీల మణులు, పద్మరాగ మణులతో ఎర్రని పద్మాలు, రజతంతో తెల్లటి తామరలు, రాజహంసలు, వజ్రాలతో చేపలు, ముత్యాలతో తెల్లటి నురగలు, మరకత మణులతో నీటిలోని నాచుని రూపొందించి, అవి నిజమని భ్రమింపజేసేలా నిర్మించాడు.

**మయ సభ భ్రమ వెనుక శాస్త్రీయ కారణం:** కాంతి prism లో ప్రవేశించినప్పుడు, prism ద్వారా కాంతి వక్రీభవించి, 3D చిత్రాలు ఏర్పడతాయి. మయసభలో అనేక రకాలయిన రత్నములు ఉండడం వలన, సూర్యరశ్మి రత్నాలమీద పడి 3D చిత్రాలుగా మారి, ఉన్నది, లేనట్లు, లేనిది ఉన్నట్లుగాను కనిపించేది. మాయాసురుడు, మయసభ నిర్మించడానికి చాలా నాణ్యమైన, వజ్ర వైడూర్యములను వాడారని మనకు కథల ద్వారా తెలుస్తోంది **త్రిపుర నగరం- floating city:** పురాణాల ప్రకారం మాయాసురుడు తకాసురుని కుమారుని కోసం త్రిపురలో మూడు పరిమాణాల లోకాలను నిర్మించాడు. భూమి పైన నిర్మించబడింది -బంగారంతో చేయబడింది, వెండితో చేయబడింది - నేలపై ఉంది ఇనుముతో చేయబడింది - భూగర్భంలో ఉంది త్రిపుర అనే నగరం తేలుతూ ఉండే ఒక మార్గం ఏమిటంటే, వారు త్రిపుర అంతటా hot air balloons వంటి వాటిని తేలియాడేలా ఉంచి ఉంటారు. నేను చూపిస్తున్న ప్రక్కన చిత్రం లో చూడవచ్చు.

**మాల్దీవ్స్ ఫ్లోటింగ్ సిటీ:**

మాల్దీవ్స్ ఫ్లోటింగ్ సిటీ అనేది హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న సముద్ర మట్టాలనుపరిష్కరించడానికి రూపొందించబడిన మాల్దీవులలో అభివృద్ధి చేయబడింది. మాల్దీవ్స్ ఫ్లోటింగ్ సిటీ సాంప్రదాయ మాల్దీవుల సముద్ర ప్రయాణ సంస్కృతి నుండి ప్రేరణ పొందింది, స్థానిక మెదడు పగడపు నమూనాలో షట్కోణ ద్వీపాలను కలిగి ఉంది, పై నుండి చూసినప్పుడు మెదడు లాంటి నమూనాను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మాల్దీవుల ప్రభుత్వం మరియు డచ్ డాక్ల్యాండ్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది.

**కేదార్‌నాథ్:** చివరిగా ఇంకొక చిన్న ప్రత్యక్ష ఉదాహరణని చెపుదాము అనుకుంటున్నాను. 7వ శతాబ్దంలో నిర్మించిన కేదార్‌నాథ్

ఆలయం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. చరిత్రకారుల ప్రకారం ఆలయ నిర్మాణం కొరకు సిమెంట్ లేదా ఇనుము ఉపయోగించబడలేదు. ఈ అందమైన ఆలయాన్నినిర్మించడానికి రాయిని ఉపయోగించారు.

**Conclusion:** ఈ రకంగా చెప్పుకుంటూ వెళితే, మన భారతీయ నిర్మాణ విజ్ఞాన వేత్తలు వారి యొక్క నిర్మాణ నైపుణ్యము మనకు చాలా గర్వకారణము. నా సంస్కృతి మరియు వారసత్వం గురించి నేను చాలా గర్వపడుతున్నాను.

## సుశ్రుతుడు



**ఆయుర్వేద వైద్య పితామహుడు**

**సేకరణ: Satvik Aysola**

**(తెలుగు స్కూల్ ప్రోజెక్టు)**

భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో ఆయుర్వేద వైద్యం చాలా పురాతనమైనది మరియు చాలా ప్రసిద్ధి చెందినది.

నేడు ఆధునికయుగంలో వైద్యులు అవలీలగా చేస్తున్న ఎన్నో వైద్య విధానానికి ఎన్నో శస్త్రచికిత్స ల కు ఆర్ద్యుడు సృష్టికర్త ఆచార్య సుశ్రుతుడు.

**సుశ్రుత ఆవిష్కరణలు :** వేల సంవత్సరాల నాడే అందరిని ఆశ్చర్య పరిచే విధం గా శస్త్ర చికిత్స చేసిన ఆయుర్వేద వైద్య పితామహుడు గురించి ఇప్పుడు నేను చెప్పబోతున్నాను.

**సి-సెక్షన్:** 2600 ఏళ్ళు నాడే ఆయుర్వేద విధానం లో సిజరిన్ ఆపరేషన్ ఎలా చేయాలో చెప్పిన ఘనుడు ఆచార్య సుశ్రుతుడు.

**వైద్య నైపుణ్యం :** కళ్ళలో శుక్లాలు తొలిగించడం మరియు కిడ్నీలోరాళ్ళు తొలిగించడం చనిపోయిన శరీరాల కు పోస్ట్ మార్టం చేసి తన విద్యార్థులకు చూపించిన ఘన వైద్యుడు గురు తుల్యుడు. పోస్ట్ మార్టము, మూత్రపిండాల్లో రాళ్ళు , కంటి శస్త్రచికిత్సలో నిపుణుడు

**ప్రాచుర్యం :** అయన అవంలంబించిన వైద్య విధానాలను నేడు దేశ విదేశా ల వారు ఇప్పటికీ అవలంబిస్తున్నారు.

**కాలం:** ఆచార్య సుశ్రుతుడు క్రి. శ 6 వ శతాబ్దానికి చెందిన వాడు అని బ్రహ్మశ్రీ విశ్వామిత్ర వంశానికి చెందినవాడని కొన్ని గ్రంధాల ద్వారా తెలుస్తోంది

**సుశ్రుతుడు రచించిన గ్రంథాలు** : ఆచార్య సుశ్రుతుడు రచించిన గ్రంధాలలో "సుశ్రుత సంహిత" ప్రముఖమైనది ఈ గ్రంధం లో సాధారణ వైద్యం యొక్క అన్ని అంశాలు చెప్ప బడ్డాయి . అంతే కాక, శస్త్రచికిశ్చ గురించి చాలా నిగూడమైన విషయాలని ఈ పుస్తకంలో ప్రస్తావించారు.

**పరికరాలు:** అధునాతన పరికరాలు లేని ఆ సమయం లో వైద్యరంగంలో సుశ్రుతుడు చేసిన అద్భుతాలు అన్ని ఇన్ని కావు. ఆ రోజు ల లో అయన 150 కి పైగా వైద్య పరికరాల ని ఉపయోగించినట్లు గా మనకు చరిత్ర చెప్తోంది.

**ప్లాస్టిక్ సర్జరీ:** ముక్కుకి సర్జరీ చేసి దానిని సరిచేయడాని ఆ రోజుల్లో రైనో ప్లాస్టి అనేవారు. అయన రైనో ప్లాస్టిక్ లో ఎక్స్పర్ట్ అని చెప్తారు. ఆరవ శతాబ్దంలో సుశ్రుతుడు ప్లాస్టిక్ సర్జరీని ఏలా చేయాలో తన పుస్తకంలో వివరించాడు.

**జోసెఫ్ కన్స్టాటిన్ కార్పులే :** 1815 జోసెఫ్ కాన్స్టాంటిన్ కార్పులే 20 సంవత్సరం లు పరిశోధన చేసి సుశృత సంహిత ఆధారంగా రైనో ప్లాస్టిక్ వెస్ట్రన్ వరల్డ్ కి ఇంట్రడ్యూస్ చేశారు

**కౌరవులు-ఇంక్యూబేటర్స్:** కౌరవులు పుట్టినపుడు, వాళ్లని కుండలను ఇంక్యుబేటర్స్ లా చేసి ఇంక్యుబేటర్స్ లో పెట్టారు, అని మనకి కొన్ని కధల ద్వారా తెలుస్తోంది. ఆ ఇంక్యూబేటర్స్ చేసే విధానాన్ని కూడా సుశ్రుతుడు సుశ్రుత సంహిత లో వర్ణించారు అని మనకి చెప్తారు. 1880-ఇంక్యూబేటర్స్ 1880 లో పారిస్ లో డాక్టర్ పియరీ బుద్ధిన్ ఇంక్యుబేటర్స్ మీద విజయవంతమైన నివేదిక రాశారు.

**అనెస్తీషియా:** సుశ్రుతుడు అనెస్తీషియా కోసం వైన్ మరియు టాక్సిన్స్ వాడారుట. శుశ్రుత సంహిత ఇప్పటికీ దేశ విదేశీ వైద్యులు కూడా భారతీయ వైద్య రంగం లో సుశ్రుతుడు రచించిన సుశ్రుత సంహిత వారికి ఎంతో పని చేస్తుంది అని చెప్పటం మనకు గర్వకారణం.

**పుచ్చకాయల తో ప్రయోగం:** ఆ రోజుల లో పుచ్చకాయ ల ని సమీకరించి వాటి లో పరీక్ష

చేసి రిజల్ట్స్ చెప్పేవారు అని మనకి తెలుస్తోంది.  అంటే ల్యాబ్ ప్రక్రియలను కూడా సుశ్రుతుడు చేశారు.

**ముగింపు:** ఈ ప్రపంచం అంతా , నేడు అవలంబించిన వైద్య విధానానికి, శస్త్రచికిత్సకు ఆద్యుడు సుశ్రుతుడే అని ఏక పక్షం గా అంగికరించి తీరాల్సిందే.

ఆయన మరణించి చాలా కాలం అయిన, ఆయన ఏర్పాటు చేసిన వైద్యవిజ్ఞానము ఆయన ఇచ్చిన మెలుకువలు నేటికి సజీవంగా వున్నాయి.

బ్రిటిష్ వారు మన దేశాన్ని వదిలి వెళుతూ, మన సిరిసంపద ల తో పాటూ, మన శాస్త్రవిజ్ఞానా న్ని కూడా తీసుకుని వెళ్లిపోయారు. అందువలనే మన పాఠ్య పుస్తకాలలో ఏనాడు మన ఋషులు అనబడే శాస్త్రవేత్తల గురించి మనము తెలుసుకోకపోవడం చాలా దురదృష్టకరం.

## బహుశా Edmonton కి తెలుగుభాషతో విడదీయని అనుబంధముందేమో

**-మురళీ బాబు**

ఏ ధీమాన తనున్నదేమో గానీ

ఏదీ తనమన అనుకోకుండా

మా ఎదమంటను చల్లార్చి

మా కుడిఎడమను తను

సదా కాచుచున్న నిన్ను

ఏదిమ్మంటాను ఇక నిన్ను మా ప్రియ Edmonton

అండర్లైన్ చేసిన పదాలన్ని Edmonton శబ్దాన్నే గుర్తుచేస్తాయి


SANKRANTHI
CELEBRATION

# బతుకమ్మ పండుగ పాటల సాహిత్యం



**-కవిత ధర్మరాజు**

బతుకమ్మ శరదృతువు పండుగ. బతుకమ్మ' పండుగను తెలంగాణా రాష్ట్రంలో ఆశ్వయుజ మాస శుద్ధ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సద్దుల బతుకమ్మ పండుగ దసరాకి రెండు రోజుల ముందు దుర్గాష్టమి నాడు జరుపుకుంటారు . బతుకమ్మను లక్ష్మి, గౌరీ యొక్క రూపాల్లో పూజిస్తారు. బతుకమ్మ పండుగ తెలుగు జానపద పాటలు మరియు నృత్యాల ద్వారా మహిళల జీవితంలో ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. జీవితం, మరణం మరియు పునర్జన్మను సూచించే పువ్వుల దిబ్బగా బతుకమ్మ ప్రాతినిధ్యం వహిస్తుంది. మహిళలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆనందంతో పాడతారు, నృత్యాలు చేస్తారు. బతుకమ్మ జానపద పాటల్లో పాడుతున్నప్పుడు చప్పట్లు కొట్టడం ఒక విశేషం.

బతుకమ్మ జానపద పాటల సాహిత్యం నాకు లోతైన వ్యక్తిగత స్థాయిలో ప్రభావితం చేసింది. నా చిన్నతనంలో అమ్మ పాడే బతుకమ్మ పాటలు వింటూ, నేర్చుకుంటూ ఆమె ద్వారా పాటల భావము తెలుసుకునే అవకాశం కలిగింది. అలా ప్రతి సంవత్సరం అమ్మ, నేను, చెల్లెలు మా స్నేహితులతో కలిసి చాలా ఆనందంగా సరదాగా బతుకమ్మను ఆడే వాళ్ళము. బతుకమ్మ పాటల్లోని అద్వితీయమైన పదజాలం నా హృదయాన్ని *తాకుతు, పాటలు వింటున్న* ప్రతిసారి నాలో ఏదో ఒక తెలియని ఆనందాన్ని నింపుతుంది. కవులు తెలివిగా పువ్వులు, నీరు మరియు ప్రకృతిని రూపకాలుగా బతుకమ్మ పాటలలో నిజ జీవితంలో భావోద్వేగాలు మరియు సంబంధాలను వర్ణించారు కదా!.

ఒకప్పుడు ధర్మాంగద అనే చోళరాజు, అతని రాణి సత్యవతి వారి 100 మంది కుమారులను ఒక భీకర యుద్ధంలో కోల్పోయారు. విచారంలో మునిగిపోయిన వారు తమ ఇంట్లో బిడ్డగా పుట్టమని లక్ష్మీ దేవిని ప్రార్థించారు. దేవత వారి ప్రార్థనలను విన్నది. వారి కుమార్తెగా జన్మించింది.

"బతుకమ్మ, బతుకమ్మ వుయ్యాలో" అని పాట పాడుతూ, ఆడుతుంటే అసలు బతుకమ్మ ఎలా పుట్టిందో, ఆమెకు ఆ పేరు ఎలా వచ్చిందో మనకర్థమవుతుంది. ఈ పాట చప్పట్లు కొడుతూ ఆడే ప్రత్యేకమైన లాలిపాట.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

ఆనాటి కాలాన ఉయ్యాలో..

ధర్మాంగుడను రాజు ఉయ్యాలో..

ఆ రాజు భార్యయు ఉయ్యాలో..

అతి సత్యవతి యనేరు ఉయ్యాలో..

నూరు నోములు నోమి ఉయ్యాలో..

నూరు మందిని కాంచె ఉయ్యాలో..

వారు శూరులై ఉయ్యాలో..

వైరులచే హతమైరి ఉయ్యాలో..

తల్లిదండ్రులప్పుడు ఉయ్యాలో..

తరగని శోకమున ఉయ్యాలో..

ధన రాజ్యములను బాసి ఉయ్యాలో..

కలికి లక్ష్మిని గూర్చి ఉయ్యాలో..

నిత్య పూజలు తీర్థయాత్రల ద్వారా పూజించనప్పటికీ, బతుకమ్మ స్త్రీలకు పవిత్రమైన ఉనికిగా, మరియు మానవత్వం యొక్క పునరుజ్జీవనానికి సంకేతమైన ఆశను తెస్తుంది. ఆమె జీవితం సంపూర్ణతను సూచిస్తుంది. తెలుగు జానపద పాటలు మరియు నృత్యాల ద్వారా బతుకమ్మ పండుగ మహిళల జీవితంలో ప్రాముఖ్యతను సంతరించుకున్నది అనడం లో అతిశయోక్తి లేదు.

## బుర్ర కథ



**- శ్రీమతి ప్రేమ వేదగిరి**

వినండి పిల్లా పెద్దల్లారా ఈ రోజు ఈ కథనూ ... తందానా తానా II2II

ఎవరి కథా ఏమి కథా, చెప్పండయ్యా చెప్పండి

వినండి మీరంతా మహా శ్రద్ధగా, ఈ కథ మన క్లబ్బు కథండోయ్ II2II

చేసుకుంటున్నది పుట్టిన దినమూ ... తందానా తాని తందానానా II2II

వినండి పిల్లా పెద్దల్లారా ఈ రోజు ఈ కథనూ తందానా తానా II2II

ఆహా ... అయితే ఎప్పుడు పుట్టిందీ

చెప్తాము, చెప్తాము , తొందర వద్దయ్యా అరవై తొమ్మిదో సంవత్సరము లో కొందరు పెద్దలు గూడిరంటయ్యో అప్పుడు ఆలోచన్లు చేసిరంట తెలుగు క్లబ్బు ఉంటే బాగు బాగు అది ఆ ఏడే

అది పుట్టినదయ్యా ..తందానా తాని తందానానా ॥2॥

జనవరి 13 సంకురాత్రి నాడు, రాతిరి 8 కి పుట్టినదయ్యా హేన్రి మార్వల్ టోరీ బిల్డింగ్ లో పుట్టినదయ్యా .... తందానా

రూము నంబరూ డబ్బై ఆరు – ఇరవై తొమ్మిది ....తందానా మంచి చలిరోజు ఆ రోజు, పుట్టినదయ్య తందానా తందానా తాని తందానానా ॥2॥

అయితే ఇప్పుడు ఎన్నేళ్ళుంటాయంట దీనికి...

నిండాయి ఇప్పుడు నిండా పాతికేళ్ళు ... తందానా తాని తందానానా ॥2॥

వినండి పిల్ల పెద్దల్లారా ఈ కథనూ మన కథను ... తందానా తానా ॥2॥

క్లబ్బుకి పేరు పెట్టారయ్యో అప్పటి ముఖ్య పెద్దలు కొందరు ॥2॥

ఆంధ్రా సాంస్కృతిక సంఘమని పెట్టారయ్యో మంచి పేరు ॥2॥

దానిని ఆంగ్లం లో ఏమనిరంటే....తందానా తాని తందానానా ॥2॥

ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ అన్నరయ్యో తందానా ॥ 2॥

సెకండు చేసిన వారూ చంద్రశేఖరం గారూ తందానా ...తందానా తాని తందానానా ॥2॥

అప్పుడు ఇంకా ఏమి జరిగిందో చెప్తే వింటాం మరి వినండి పిల్లా పెద్దల్లారా ఇంకను ఉన్నది మన కథా ॥2॥

క్లబ్బుసభ్యులు ఎన్నుకున్నారు-ఫస్టు ప్రెసిడెంటు గారినీ ॥2॥

మతుకుమల్లి సుబ్బారావు గారే మన వెరీ ఫస్టు ప్రెసిడేంటండోయ్ ॥2॥

అపుడెవరయా సెక్రటరి అంటే .... కోటా రెడ్డి గారండోయ్ ట్రెజరర్ అయ్యారు నరసింహాచారి....తందానా తాన తందనానా తందానా తాని తందానానా ॥2॥

సభ్యులు 22 మందండయ ... తందానా తాని తందానా ॥2॥

అప్పుడు ఇప్పుడు ఇక్కడున్న వారూ భద్రి నారాయణ గారూ, మురహరి గారూ ...కే. ఎస్. రావు గారు, దమయంతి గారు చంద్రశేఖరం గారు, సావిత్రి గారు .... సుబ్బారావు గారు, సుశీల గారు తందానా తాని తందానా, తందానా తాని తందానా ఫీజు అప్పుడు ఎంత ఉండేదో .. మీలో ఎవరన్న చెప్పగలరా ఒక్కటంటే ఒక్క డాలరండోయ్ నమ్మగలరా మీరెవరన్న ॥2॥

వినండోయి మన క్లబ్బు కథాను , వినండోయి పిల్లా పెద్దల్లారా ॥2॥

అప్పటి కార్యక్రమాలు చెప్తాం వినండి శ్రద్ధగా మీరంతా ॥2॥

సాహిత్య చర్చలు జరిగేవండోయ్,  చాల జోరుగా జరిగేవండోయ్ క్విజ్ ప్రోగ్రాములు వుండేవయ్యా , తందానా తాని తందానా పండుగలన్నీ చేసే వారు,  పిక్నిక్ లకి వెళ్లేవారు .... బొమ్మల కొలువు పెట్టేవారు , తందానా  తాని తందానా అంతే కాదండోయ్  మంచి మంచి డ్రామాలు వేశారు కోటా రెడ్డి గారు, కే. ఎస్. రావు గారు ..... పొనపల్లి గారు, చక్రవర్తి గారు ....లీల గారు, సావిత్రి గారు తందానా తాని తందానా II2II

అప్పుడు వేశారు, ఇప్పుడు వేస్తారు  ముత్యాల కృష్ణయ్య గారండోయ్ తందానా తాని తందానా II2II

ఇప్పుడు ఉన్నారు మంచి కళాకార్లు,  డ్రామాలు వేస్తారు - డాన్సులు చేస్తారు అద్భుతమయిన మోనో యాక్టింగు ...ఒకరిని మించి ఒకరు వేస్తారు పాటలు పాడతారు, సంగీతం పాడతారు ...తందానా తాని తందానా II2II

మనకంటే ధైర్యంగా మన చంటి వాళ్ళు స్టేజీలు ఎక్కుతారండోయ్ తందానా తాని తందానా, తందానా తాని తందానా తెప్పించేవారు తెలుగు సినిమాలు,  పెద్ద తెర మీద చూసేవారండోయ్

ఇప్పుడు చూస్తున్నాము  టీ వీ ల మీద క్లబ్బు కాస్సెట్లు చాలా ఉన్నాయి ప్రింట్లు ఎట్టాగూన్నా కళ్ళు నెప్పులయిన, చూస్తూనే ఉన్నాము తందానా తెలుగు లైబ్రరి వృద్ధి చేసారూ, మంచి మంచి పుస్తకాలతోనూ .... తందానా తాని తందానా II2II

అయితే ఎలక్షన్ ల మాటేమిటి???

అరె రే రే

ఎలక్షన్లలో పోటీ లండోయ్ , తందానా తాని తందానా నేనంటూ నేనంటూ ముందుకొచ్చే వారు తందానా తాని తందానా మరి ఇప్పుడో ...

కానీ ఇప్పుడు మారాయి రోజులు ,  తందానా తాని తందానా II2II

నువ్వంటే నువ్వంటూ ముందుకి తోస్తారు, తందానా తాని తందానా II2II

వినండి పిల్లా పెద్దల్లారా  మన కథనూ  ఈ కథనూ  II2II

వెలిసిందయ్యా వాణి పత్రిక 1970 లోనా II2II

నిండుగా ఉంటుంది ఎప్పుడు అదీ, మంచి కథలతో కావ్యాలతో II2II

పాల్గొంటారూ  పిల్లా పెద్దా  కళ్ళకి ఇంపుగా చిత్రాలు వేస్తారు II2II

తందానా తాని తందానా,  తందానా తాని తందానా

1976 లో 13 ఫిబ్రవరి నాడు ఏంజరిగిందీ

కాన్స్టిట్యూషను ఫార్మ్ అయిందీ ..... తందానా తాని తందానా రాజ్యాంగం వ్రాసారు ... తందానా

తాని తందానా దానిని డ్రాఫ్టులు చేసిన వారు - జయబాల్ గారు, ఏ బి కె గారు ...మద్దూరి గారు, కే. ఎస్. రావు గారు తందానా తాని తందానా, తందానా తాని తందానా ఈ రోజు ఈ కథ వినండోయ్, ఈ మంచి కథ వినండోయ్ సంగీత భారతి రేడియో ప్రోగ్రాంలో ... తెలుగు పాటలు ఉండే వయ్య, ప్రోగ్రాము చేసిన వారు చంద్రశేఖరు గారు తందానా , బాలకృష్ణ గారు తందానా తందానా తాని తందానా, తందానా తాని తందాన వినండి పిల్లా పెద్దల్లారా ఇంకను ఉన్నది మన కథా II2II

బింగోలు కండక్టు చేశారయ్యా , పిల్లా పెద్దలు కష్టపడ్డారయ్యా II2II

రొఖ్ఖము బాగా సంపాదించీ క్లబ్బుకిచ్చారయ్యా తందానా ఇంకా మన క్లబ్బు ఏమి చేసిందంటే తెలుగు స్కూలు పెట్టి పిల్లలకు, తెలుగు నేర్పిందయ్యా మన క్లబ్బు

పెద్ధ పిల్లలూ, చిన్న పిల్లలూ అందరు నేర్చారు తెలుగయ్యా ....అందరు పాట్లు పడ్డారయ్యా ఎందరో మహానుభావులూ...

రఘుగారు తందానా, సుశీలగారు తందానా, రఘుపతిగారు తందానా,

పరిటిగారు తందానా, లీలగారు తందానా , రాధాకృష్ణ గారు తందానా యాదగిరిగారు తందానా, శారదగారు తందానా, అహల్యగారు తందానా తందానా తాని తందానా, తందానా తాని తందాన

వినండి ఈరోజు మీరంతా వినండి ..మన గొప్ప కథ వినండోయ్ పంచుకుందయ్య కష్టసుఖాలు మన్తోపాటు మన క్లబ్బు ...తందానా తాని తందానా II2II

ఈ పాతికేళ్ల లో చూసిందయ్యో , తందానా తాని తందానా, మన పిల్లలు పెరిగి పెద్ధవడం చూసినదయ్యో తందానా డాక్టర్లు అయ్యారు , లాయర్లు అయ్యారు, టీచర్లు అయ్యారు తందానా, అయ్యారు ఇంజినీర్లు తందానా

తందానా తాని తందానా, తందానా తాని తందాన

వినండి పిల్లా పెద్ధల్లారా ఈరోజు ఈకథనూ II2II

నిండాయి ఇప్పుడు నిండా పాతికేళ్ళు , మన క్లబ్బుకి నిండాయోయ్ II2II

మన అందరీ సహకారంతో వర్ధిల్లాలమ్మ మన క్లబ్బు II2II

వర్ధిల్లాలమ్మ నిండా వెయ్యేళ్ళు II2II తందానా తాని తందానా II2II

ఇక్కడ ఈ కథ చెప్పడానికి అవకాశమిచ్చారు మీ అందరూ


అందుకు మా కృతజ్ఞతలు తందానా తాని తందానా II2II

తందానా తాని తందానా, II2II

ఎగ్జిక్యూటివ్ లో ఉన్నవారికీ జోహార్లండోయ్ జోహార్లు శారద గారికి , బసప్ప గారికి, హెగ్డే గారికి, తందానా ...పరిటి గారికి, కోగంటి గారికి, తందాన తాని తందానా నమస్కారాలండి నమస్కారాలు, మా నమస్కారాలు మీ అందరికి తందానా తాని తందానా, తందానా దేవ తందాన II2II

తందానా తాని తందానా, తందానా దేవ తందాన II2II

## Thoughts



**-Tvishi Tanugula**

**If you are not thinking about yourself, like I am, I am, do you not exist? What is the basis of your existence?** Imagine you went to sleep. You wouldn't be thinking about anything, no worries, no dishes to wash, nothing. You're asleep. But do you exist when you’re asleep? Do you know or be certain that when you are unconscious you still exist? Of course, when you wake up you realize you are alive, but you cannot say with any certainty that you existed in your sleep. This state is called “swalpa layaha”, you are physically existent and mentally not existing.

Why? Well, when you're asleep you're probably not thinking about yourself. Now, I will ask you a question; are you always thinking “I am me, I'm amazing, my name is, etc.” obviously not! Your consciousness is not aware of itself until it starts to observe the fact. For example, you’re at school, doing some very hard math questions. Your realization of your existence occurs only when your thoughts are driven towards your existence, which occurs only for a moment (muhurthamapi tishtati). Here you have realized that “I am so and so”, “my name is so and so”, etc. This doesn’t mean you didn’t know, but you were not aware of it until that moment. But wait! That could also mean that until you realize it you might not be who you think you are.

“How could that make sense” you might say (I would agree with you). Well, there is no way you tell what you look like until you look in a mirror. For example, you go to sleep and I draw all over your face (Rude!). When you wake up you think about your face and how you look but when you remember your face, I don't think you would remember it with face paint that makes you look like a monkey (YIKES!). You do not have absolute knowledge of your current appearance, only a memory of a specific point in time. You remember

what it looked like when you last saw it in the mirror.

That means for you the knowledge saying that your face looks like a monkey is nonexistent. But you could cook up a nice little argument and ask me “Well just because I don’t see the monkey markers on my face doesn’t mean they don’t exist”. This makes sense in the same way that you cannot simply ignore something to make it false. But I think I might be able to persuade you to think differently.

Let's say there are two people, Mars Man and Moon Man. Mars man didn't know that Moon man existed and Moon man didn't know that Mars man existed therefore from Mars man's perspective it is true that Moon man does not exist, and from Moon man’s perspective, mars man does not exist. What I just showed you with the Moon and Mars man means that no knowledge exists until you have observational evidence to support it. You could again argue that just because you don’t know something does not mean it isn’t true. In the 1800s, everyone was convinced that the only planets in the universe were in our solar system. Now we know the truth, but that doesn’t mean billions of exoplanets simply decided to exist on some random morning in the 20th century. In the same way, Moon man cannot with any certainty say that Mars man does not exist. But if you think about it, he can. Why? Well, the only reason you know that both Mars man and Moon exist is because you are observing them. In this scenario, only you and I have factual evidence for the existence of both Moon man and Mars man. Only in our perspectives do both exist at once.

We have already established that knowledge is based on observational evidence. Mars man, he has no factual evidence for the existence of anything other than what he is observing, and so he cannot say with any certainty that anything at all outside of his observation exists. Imagine a lamp shining on a plant. You can only see the plant, but not the lamp, and you have zero knowledge of this mysterious object called a lamp. How can you explain the light upon the plant? You cannot. And even if you could, you have no knowledge of a lamp, and therefore no factual evidence that it exists, and so will never conclude that a lamp is lighting the plant. For you the lamp does not exist. But now we have started to define existence through evidence and knowledge. Something can only exist if there is either evidence of it or there is factual knowledge of its existence. Furthermore, factual knowledge of its existence can only be solidified if there is observational evidence. Now, let's say Mr. Sleepyhead goes to sleep. He has no observational evidence for the existence of anything because he is unconscious, and so has no factual knowledge of existence at all.

For him, nothing exists, not even himself. As a famous philosopher said, Cogito Ergo Sum, I think therefore I am. If he cannot think and is not aware of whom he is, he has no evidence of his own existence. And again, you may say “Well he does exist, I’m looking at him”, and that’s just that, you have observational evidence for his existence and therefore he exists to you. If no one was present to observe him, and he went to sleep, he simply would not exist in any way. In the same way, if you have no observational evidence of a Moon man, or if you have no observational evidence for having a monkey face, they do not exist in your version of reality.

Ok! I hope you're satisfied now, so let’s continue. I will present to you a very important shloka that I have learnt from Bagawadgita: Nasato vidyate bavah na abhavo vidyate satah ubhayorapi drshtanthah stvanayoh tatva darshabhihi. This shloka clearly states: anything that changes due to time has a temporary existence and is not constant, and anything that is temporary is basically nonexistent.

So, in this chapter, all our dear volunteers will be happily joined into one group to explain to us all what we have just written in this part of our book. Mr. Sleepyhead proved that no knowledge exists anywhere in the entire universe until someone currently holds observational evidence to support it. Moon Man and Mars Man proved that since existence is based on factual evidence, anything that is not observed cannot be said to exist with any sort of certainty. Mr. Monkey Face was collateral damage. The conclusion is that when you consider the consciousness of knowledge as a universal entity were the physical bodies are nonexistent we are all belonging to the same pool of consciousness. Thus, making us all a universal family which is called Jagathika kutumbakam, where the disparity between the individual and physical bodies ceases to exist. Thank you for reading!

# వాస్తు

**-చేబోలు రాణి**

నేను ఇక్కడ నా కు తెలిసిన వాస్తు గురించి మీతో పంచుకోవాలని అనుకుంటున్నాను. ఇవి మనకు మినిమంగా ఇంటికి ఉండవలసినవి. మనం ఇల్లు కొన్నప్పుడు కానీ, అద్దె కొరకు ఇల్లు తీసుకున్నప్పుడు కానీ, కొంత వాస్తు చూసుకుంటాము కదా. ఇప్పుడు ఏవి ఎక్కడ వుంటే బాగుంటుందో తెలుసుకుందాము. క్రింద చిత్రంలో దిక్కులు, మూలాలు చూడండి.

(1) వంటగదిలో గ్యాస్ స్టవ్ ఆగ్నేయంలో ఉండాలి. ఆగ్నేయనికి అధిపతి అగ్ని దేవుడు.

(2) వంట గదిలో కానీ, వేరే దేముడి గదిలో కానీ దేవుడి పటాలు, దేవుడి సింహాసనం వంటివి గదిలో ఈశాన్యం లో ఉండాలి.

(3) యజమాని పడుకునే గది (బెడ్ రూమ్) నైరుతిలో ఉండాలి. ఆ గదిలో నైరుతిమూల యజమాని మంచం ఉండాలి.

(4) వాయువ్యంలో వాష్ రూమ్ ఉండాలి.

(5) చెప్పులు, చీపుర్లు, వంటకు ఉపయోగించే గ్యాస్ స్టవ్లు వంటివి నైరుతిలో కానీ, ఈశాన్యంలో కానీ పెట్ట వద్దు. వాయువ్యంలో పెట్టవచ్చు.

(6) ఈశాన్యంలో రాగి చెంబుతో నీళ్ళు పెట్టుకుంటే మంచిది.

(7) ఈశాన్యంలో బరువు పెట్ట రాదు. కాని నైరుతిలో బరువు పెట్టవచ్చు. ఉదా: బీరువా, మంచం వంటి వాటిని పెట్టవచ్చు.

(8) మాస్టర్ బెడ్ రూమ్ కూడా ఏ దిక్కు ఉన్ననూ, యజమాని మంచం నైరుతిలోనే ఉండాలి. మాస్టర్ బెడ్ రూమ్ నైరుతిలో ఉంటే ఇంకా మంచిది.

(9) కొత్త ఇల్లు ద్వారబంధాలు సరి సంఖ్యలో ఉండేలా చూడండి. కిటికీలు కూడా సరి సంఖ్యలో ఉండాలి. కప్‌బోర్డ్లు కూడా సరి సంఖ్యలో ఉండాలి.

ఉదాహరణ: తలుపులు/ ద్వారబంధాలు =4, కిటికీలు =4. కప్‌బోర్డ్లు =4 , మొత్తంకలిపితే =12

అంటే అన్నీకలిపితే సరి సంఖ్య రావాలి. 10 సంఖ్య అసలే వద్దు.

సూచన:-మనం అన్నీ ఆచరించలేము. వీలు ఉన్నంతలో మనకి అనువైనవి చేసుకోవచ్చు.

# సున్నా – సున్నం





**మురళీ బాబు.**

తెలుగుకు మాత్రమే స్వంతమైన ఒక హాస్య సంభాషణ.

ఓ తండ్రి తన కొడుకుతో అన్నాడు "నేను పని మీద బయటకు వెళ్తున్నాను, వచ్చేలోపు ఈ గోడలకు సున్నాలు వేయించు ".

సరే అన్నాడు ఆ అబ్బాయి.

ఆ సాయంత్రం ఇంటికి తిరిగివచ్చిన ఆ తండ్రి, గోడల నిండా సున్నాలు (O O O) చూసి అవాక్కయ్యాడు. వీడికి ఇలా అర్థమైందా అని తలపట్టుకున్నాడు. ఇంతలో తన భార్య వచ్చి " ఏవండీ ఆకు సున్నాలు తెమ్మని అబ్బాయికి చెప్పి పంపరు?" అని అడిగేసరికి, ఈ సారి వీడు ఆకులకు కన్నాలేసి తెస్తాడేమో అని "వద్దు, నేనే తీసుకొస్తా" అంటూ కంగారు పడుతూ బయల్దేరాడు ఆ తండ్రి.

నాన్న అన్నది గోడకేసే సున్నం (రసాయన శాస్త్రం), కొడుక్కి అర్థమైంది సున్నా (గణిత శాస్త్రం). కెమిస్ట్రీ కి మ్యాథమెటిక్స్ అవసరమే కానీ, ఇలా కాదు అనుకుంటా.

పై సంభాషణ సరదాగానే అనిపిస్తుంది కానీ, ఈ మధ్య, కాదు కాదు, ఏ మధ్యలోనైనా ఈ మనోభావాల గోల ఒకటి తయారయ్యింది. ఈ సరదా సంభాషణ లో తండ్రి, కొడుకే ఎందుకు? తల్లి, కొడుకో, లేక తల్లి కూతురు మధ్య జరిగింది అని వ్రాయచ్చు కదా అని? సాధారణంగా తండ్రి మాత్రం కొడుక్కి ఒక పని అప్పగించి ఇక అటువైపు చూడడు. కిందామీదా పడైనా ఆ పని నేర్చుకుంటాడని. తల్లి మాత్రం కొడుక్కి ఏ పని చెప్పినా పక్కనుండి గమనిస్తూ ఉంటుంది. అది భోజనం చేయడమైనా, చదువుకోవడమైనా, లేక నిద్రపొమ్మన్నా.

ఒక వేళ తల్లి కొడుక్కి ఒక పని అప్పగించి పక్కకెళ్ళిందా ...... ఇక అది లోకకళ్యాణానికే దారితీస్తుంది.

పార్వతి, వినాయకుడి కథ తెలిసిందే కదా.....

# Kalyanam















# చీకటి వెలుగులు



**మాచిరాజు సావిత్రి**

"High -20 Celsius, 15 cm of snow expected" అనే forecast విని దీర్ఘంగా నిట్టూర్చాడు సిద్ధార్థ. ఇంట్లో కూర్చుని చలి నుంచి కాపాడుకోవడం తప్ప, చేసేందుకేమీ లేదు. బయట ఎలా ఉందోనని కిటికీ లోంచి చూద్దామన్నా, రాబోయే మంచు తుఫానుకు నాందిగా , ఆకాశమంతా మబ్బుల మయమై, అసలు సూర్య భగవానుడనే వాడు ఉన్నాడా అని సందేహం కలుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటలే అయినా, ఇంట్లో లైట్లు వేసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ సిద్ధార్థ మొండిగా ఆ మసక చీకట్లలోనే తిరుగుతున్నాడు. ఇంకో గంటలో ఎలాగూ సూర్యాస్తమయం అవుతుంది.. అప్పుడు ఎటూ తప్పదు. అంతవరకూ ఇది ఇంకా పగలేననే భ్రమలో తనని ఉండనీ.

కాస్త కాఫీ తాగితే హుషారు వస్తుందేమోనని వంటింట్లోకి నడిచాడు సిద్ధార్థ. శలవు రోజు ఇంట్లో బందీ అయి కూర్చోవడం బాధగానే ఉందిగానీ, వాతావరణం ఇలా ఉంటే కిం కర్తవ్యం? కిటికీకి వీపు తిప్పి పెట్టి, తిరుగుతున్న మైక్రోవేవ్ ని చూస్తూ నుంచున్నాడు.

కెనడా వచ్చేముందు తను ఊహించినదేమిటి? ఇక్కడ జరుగుతున్నదేమిటి? ఊహలకీ వాస్తవానికీ ఎక్కడా పొంతన కుదరటం లేదు. ఇమిగ్రంటు జీవితంలో ఇలాంటి ఆశాభంగాలు అనివార్యమేమో. ఇందుకు కారణం ఏమిటి? తను తప్పుగా ఊహించుకున్నాడా? ఊఁహుఁ, కాదు. తనకు సరైన data ఇవ్వబడలేదు. Garbage in, garbage out సూత్రం ప్రకారం, తనకు తప్పు సమాచారం అందితే, దాన్ని బట్టి తను తప్పు అభిప్రాయం ఏర్పరుచుకోవడం లో ఆశ్చర్యం ఏమీ లేదు.

ఇప్పుడు వచ్చిన చిక్కు ఏమిటంటే, అందరూ, "కెనడా చలి దేశం," అని ఒత్తి ఒత్తి చెప్పారు, ఇదివరకే కెనడాకి వచ్చి స్థిరపడిన వారు కూడా. కానీ వారిలో ఒక్కరు కూడా, "అబ్బీ, కెనడా భూగోళంలో చాలా ఉత్తర భాగాన ఉంటుంది. కాబట్టి, శీతాకాలంలో ఆలస్యంగా తెల్లవారి, తొందరగా చీకటి పడిపోతుంది," అని చెప్పిన పాపాన పోలేదు. పొద్దున్న అయిదు గంటలకే లేచి పనులు మొదలు పెట్టడం పాతికేళ్ళుగా అలవాటైన తనకు, నెమ్మదిగా, గవర్నమెంటు ఉద్యోగిలా, తొమ్మిది గంటలకు ఉదయించే సూర్యుడిని చూస్తే ఒళ్ళు మండిపోయేది. మళ్ళీ

గవర్నమెంటు ఉద్యోగి మూడున్నరకే ఫైళ్ళు కట్టబెట్టినట్టు, సూర్యుడు మూడున్నరనుంచీ పశ్చిమం లో క్రుంగిపోవడం మొదలుపెట్టి, నాలుగింటికి బుడుంగుమని మాయమై, చీకటి రాజ్యాన్ని తనలాంటి వాళ్ళకు అప్పచెప్పిపోతాడు.

దానికి తోడు ఈ daylight savings ఒకటి. తను ఇక్కడకి అక్టోబర్ లో వచ్చాడు కాబట్టి, ఇంకా సాయంకాలం పూట వెలుతురు గానే ఉండేది. కానీ నవంబర్ మొదలవగానే హఠాత్తుగా ఒక గంట ముందర చీకటి పడడంతో, అయిదింటికల్లా కారు చీకటిలోనే ఆఫీసునుంచి ఇంటికి వెళ్ళాల్సొచ్చేది. దానికి తోడు రోజు రోజుకీ ఆ సూర్యాస్తమయ సమయం ఇంకా, ఇంకా ముందుకు పోతోంది. చీకట్లో వెళ్ళి, చీకట్లో రావడం మూలాన, పనిగట్టుకుని మధ్యాహ్నం వేళ కాస్త బయట తచ్చాడితే తప్ప అసలు వెల్తురనేది కనిపించేందుకు అవకాశమే లేదు. ఎంత ఆఫీసులో లైట్లు ఉన్నా, అవి సూర్యకాంతికి సాటికావు కదా!

కానీ ఆ అనుభవం కూడా తల బొప్పి కట్టించింది. ఓ రోజు ఆఫీసు కిటికీలోంచి బయట ఫెళఫెళా ఎండ కాస్తూండడం చూసి, ఆనందంతో బయటకు పరిగెత్తాడు, కోటు వేసుకోకుండా. తీరా తలుపు తీసేసరికి బయట చలి గోడకు కొట్టుకున్నట్టు ఫెడీమని కొట్టినట్టయింది. వెంటనే తోక ముడిచేసి లోపలికి రాక తప్పలేదు. వణుక్కుంటూ తలుపులోపల నుంచుని, దాని అద్దం లోంచి బయట తనని ప్రలోభపెట్టిన ఎండ కేసి నిరాశగా చూస్తూ నుంచున్నాడు. చిన్నప్పటినుంచీ తనకి జీవితానుభవం నేర్పిన పాఠం, నిత్య సత్యమని తనలో గాఢంగా నాటుకుపోయిన నమ్మకం-- ఎండగా ఉంటే వేడిగా ఉంటుందనే సూత్రం -- పూర్తిగా వమ్ము కాగా అయోమయంగా నుంచున్నాడు. వేడి లేని ఎండ ప్రకృతి గురించి తనకు ఇంతవరకూ ఉన్న పరిజ్ఞానాన్ని అంతా తల్లకిందులు చేసి పడేసింది.

ఇంతలో ఫోను మ్రోగడంతో, తన ఆలోచనలనుంచి బయటపడ్డాడు సిద్దార్థ. ఆ శబ్దంలో మైక్రోవేవ్ బీప్ అవడం గమనించలేదు. "హలో," అనగానే అవతలనుంచి రమేష్ గొంతు వినబడడం కొంత ఉత్సాహం ఇచ్చింది.

"ఏం చేస్తున్నావు?" అన్న రమేష్ ప్రశ్నకు, "ఇదిగో ఇప్పుడే కాఫీ కాస్తున్నాను," అని జవాబు చెప్పాడు.

"అయితే ప్లాన్స్ ఏమీ లేవన్నమాట."

"ప్లాన్సా, పాడా? ఈ చలిలో ఏం ప్లాన్స్ వెయ్యగలం?"

"చలి ఇక కొన్ని నెలల పాటు ఉండేదే కాబట్టి దాన్ని గురించి భయపడి లాభం లేదు. మా ఇంటికి రాకూడదూ? కాస్త సరదాగా గడపచ్చు."

"ఏమిటి విశేషం?"

"కార్తీక పౌర్ణమి పూజ చేస్తున్నాం. ముప్పై, నలభై మంది వస్తున్నారు. నువ్వు కూడా రా. సందడిగా ఉంటుంది."

"ఆఁ, ఈ పూజలూ, పునస్కారాలూ అంటే నాకు పెద్ద నమ్మకం లేదు."రమేష్ నవ్వాడు. "ఇప్పుడు వస్తున్న వాళ్ళందరూ నమ్మకం ఉండే వస్తున్నారనుకుంటున్నావా? ఏదో కొంచెం సోషలైజు చేసుకునేందుకు అదొక సాకు. అంతే. వస్తున్నావా మరి?"

సిద్ధార్ధ tempt అయ్యాడు. తానొక్కడూ ఇంట్లో పడిఉండడం కంటే కాస్త నలుగురినీ కలిస్తే ఈ ఒంటరితనమైనా పోతుంది. ఆలోచిస్తూ అటూ ఇటూ తిరుగుతూంటే, కిటికీ లోంచి మంచు దట్టంగా పడడం కనిపించింది. ఇప్పుడప్పుడే ఆగే సూచనలేమీ లేవు. అప్పటికే నేలంతా కప్పడిపోయింది మంచుతో.

"వద్దులే, రమేష్. ఈ మంచులో డ్రైవు చేయడం అంటే భయంగా ఉన్నది."

"అరె. చెప్పానుగా. మంచు చూసి భయపడితే ఇక్కడ బతకలేం."

"సరే, భయపడను గానీ. నెమ్మదిగా కాస్త అలవాటయ్యాక వస్తానులే. ఇవ్వాళ్టికి వదిలేయ్," అని ఫోను పెట్టేశాడు సిద్ధార్ధ.

మైక్రోవేవ్ లోంచి కాఫీ తీసుకుని తాగబోయాడు. ఇందాకెప్పుడో సిద్ధమైన కాఫీ చల్లారిపోయి, గోరువెచ్చగా ఉన్నది. మళ్ళీ దాన్ని వెచ్చబెట్టుకునేందుకు బద్ధకం వేసి. అలాగే తాగే ప్రయత్నం చేశాడు. సగం కప్పు తాగేసరికి వెగటొచ్చి, దాన్ని పక్కన పెట్టేసి, టీవీ ముందు కూర్చున్నాడు. ఏ చానెల్ లో వస్తున్న ప్రోగ్రామూ అతన్ని ఆకర్షించలేదు. చివరికి ఏదో హాకీ గేము వస్తూంటే దాన్ని ఉంచేసి సోఫాలో పడుకున్నాడు. నెమ్మదిగా అతని కళ్ళు మూతలు పడ్డాయి. అలా ఎంతసేపు ఉన్నాడో అతనికే తెలియదు. హఠాత్తుగా మెలకువ వచ్చి చూస్తే, ఇల్లంతా చీకటి ఆవరించి ఉన్నది. కానీ వంటింట్లోంచి మాత్రం తెల్లగా వెలుతురు కనిపిస్తోంది. ఏమిటి, అక్కడ లైటు వేసి ఆర్పడం మర్చిపోయానా అనుకుంటూ వెళ్ళాడు. కానీ అన్ని స్విచ్చులూ ఆఫ్ చేసి ఉన్నాయి.

కానీ గదంతా తెల్లటి వెలుగుతో నిండిపోయింది. బయట చూసి అతను ఇంకా షాక్ అయ్యాడు. దేదీప్యమానంగా, ఇంచుమించు పట్ట పగల్లా, వెలిగిపోతోంది. ఏమిటిది? వీధి లైట్ల మూలాన ఈ వెలుగు ఉన్నదేమో అని సర్ధిచెప్పుకున్నాడు గానీ, అటువైపు వీధి లైట్లు ఏమీ లేవని గుర్తొచ్చింది. ఏమిటీ మిస్టరీ అని కిటికీ దగ్గరకి వెళ్ళి పరీక్షగా చూశాడు. మంచు తివాసీ పరిచనట్టు నేలంతా తెల్లగా ఉన్నది. ఆ తెల్లటి మంచుమీద ధగ ధగా మెరిసిపోతూ ఏదో వెలుగు. ఏమిటా వెలుగు? ఎక్కడినుంచి వస్తోంది? చుట్టూ

చూస్తే ఆకాశమంతా కూడా తెల్లగా కనిపించింది. ఏమిటీ వింత?

ఇంతలో "కార్తీక పౌర్ణమి పూజ" అన్న రమేష్ మాటలు గుర్తుకొచ్చాయి. ఓహో! పౌర్ణమి మూలాన ఇంత వెలుగొస్తున్నదా? కానీ, కేవలం పున్నమి వెన్నెల కాదు, ఇంకేదో ఉంది అనిపించింది. తనిక్కడకి వచ్చాక ఎన్ని పౌర్ణములు జరగలేదు? ఇలాంటి వెలుగు ఇంతకు ముందెప్పుడూ చూడలేదే? ఎంత తీవ్రంగా ఆలోచించినా, తన సందేహానికి ఏమీ పరిష్కారం దొరకలేదు. చివరికి ఏమీ తట్టక, పడగ్గదిలోకి వెళ్ళి, మంచం ఎక్కి, పడుకుని, bedside light తీసెయ్యబోతూంటే, అప్పుడు హఠాత్తుగా తట్టింది. అవును. ఆ పున్నమి వెన్నెలే కింద మంచు తివాచి మీద పడి, అద్దంలో ప్రతిబింబించినట్టు రెట్టింపు జిగేలుతో మెరిసిపోతోంది.

మంచు వెలుగు ఇంత అందంగా ఉంటుందా? అని అప్రయత్నంగా అనుకున్నాడు. నిజానికి, ఇలాంటి వెన్నెల తనెప్పుడూ చూడలేదు, ఇండియాలో కూడా. వెన్నెల వెలుగు తెలుసు కానీ, అలా మంచు మీద పడి ఇంకా మెరిసిపోవడం తనెప్పుడూ చూడలేదు, అసలు ఊహించను కూడా లేదు. అందుకే హిమాలయాల్ని వెండి కొండలంటారేమో అనిపించింది. కానీ ఇది వెండి కంటే కూడా మెరుపు ఎక్కువగా ఉంది.

ఆ వెలుగు మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తోంది. చివరికి ఇంక పక్కలో ఉండలేక, మళ్ళీ వంటింటి కిటికీ దగ్గరకి వెళ్ళాడు సిద్ధార్థ. అలా బయటకి చూస్తూ, ఆ చల్లని అందాన్ని ఆస్వాదిస్తూ, మైమరచిపోయాడు. ఎంత సేపు అలా నిలబడ్డాడో అతనికే తెలియదు. కాళ్ళు నెప్పులు పెడుతున్నా, కళ్ళు మిరుమిట్లు పొంది నీరు కారుతున్నా,అక్కడినుంచి కదలాలనిపించలేదు. ఆ వెన్నెల అలా ఆకట్టుకుంది అతని మనసుని.

దాన్ని వర్ణించడానికి మాటలు దొరకడం లేదు సిద్ధార్థకి. అనూహ్యమైన అందాన్ని వర్ణించాలనీ, హృదయం కదిల్చి వేస్తున్న అనుభూతిని పంచుకోవాలనీ గుండెల్లోంచి ఏదో -- కవిత్వం లాంటిది -- తన్నుకొస్తోంది. కానీ బయట పడడంలేదు. ఆహా, భగవంతుని సృష్టి ఎంత అద్భుతం! తామేదో సాధించామని మానవులెంత విర్రవీగినా, ఆ పరమాత్మ మహిమ ముందు అదంతా దిగదుడుపే. ఉలిక్కిపడ్డాడు సిద్ధార్థ. తనేమిటి, భగవంతుడూ, పరమాత్మా, మహిమా అనే మాటలు వాడడమేమిటి? అసలు అలాంటి పదాలు తన vocabulary లో ఉన్నట్టు కూడా తనెప్పుడూ ఊహించలేదు. నాస్తికుడు కాకపోయినా, దేవుడిమీద పెద్ద నమ్మకం లేదు. మరిప్పుడేమిటి ఇలా?

చివరికి పొద్దున్నే ఆఫీసుకి వెళ్ళాలని గుర్తుకొచ్చి బలవంతంగా వెళ్ళి పడుకున్నాడు. కానీ ఇది అంతటితో ఆగిపోలేదు. ఆ మర్నాడు రాత్రి, ఆ

మరుసటి రోజు రాత్రీ కూడా వెలుగుల విందు అలాగే జరుగుతోంది. కన్నుల పండుగ అంటే మొట్టమొదటిసారి అనుభవంలోకి వచ్చింది అతనికి. పౌర్ణమి అయిన నాలుగు అయిదు రోజుల వరకూ ఇంచుమించు అదే వెండి వెన్నెల మెరుస్తూ ఉన్నది. రోజూ ఆ వెన్నెల వెలుగు కోసం చూడ్డం అలవాటైంది.

కొంచెం లెక్కలు కట్టి చూస్తే, పౌర్ణమికి ముందు ఒక వారం రోజులూ, తర్వాత ఒక వారం రోజులూ, అలాగే ధగధగ లాడుతూ మెరిసిపోతున్న వెన్నెల లోకమంతా కప్పేసేది. మంచు కురిసిందని విసుక్కునేవాడు ఇప్పుడు పూర్తిగా మానేశాడు. ఆ మంచే లేకపోతే ఈ అద్భుతమైన వెలుగు ఎక్కడినుంచి వస్తుంది? కనీసం నెలలో సగం రోజులు ఈ వెన్నెల ఇలా ఉంటుందేమో?

ఇప్పుడు మంచు forecast చేస్తే అతనికి బాధ లేదు. ఎందుకంటే, ఎంత మంచు ఉంటే, అంత మిరుమిట్లు గొలిపే వెన్నెల ఉంటుంది, అంత అందం ఉంటుంది అని తెలుసు. ఆ చీకటి వెలుగుల సయ్యాటలో, ఇంక ఫర్వాలేదు, తనిక్కడ adjust అవగలడు అనే భరోసావచ్చింది.

# శ్రద్ధాంజలి

**మాచిరాజు సావిత్రి**

గత 2024వ సంవత్సరం ఎడ్మంటన్ లోని తెలుగు వారికి చాలా విషాదాన్నిచ్చి వెళ్ళిపోయింది. చిరకాల సభ్యులూ, అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు మార్గ దర్శకురాలూ అయిన శ్రీమతి మతుకుమల్లి సుశీల గారు అక్టోబర్ 28న ఈ భూమినుంచి నిష్క్రమించారు. ఆ మరుసటి రోజే ఇదివరకు ఎడ్మంటన్ వాస్తవ్యులూ, తమ కళాభిరుచీ, కళాభ్యాసముతో అందరి అభిమాన పాత్రురాలూ అయిన శ్రీమతి వేదగిరి ప్రేమ గారు కూడా అస్తమించారు. వారిద్దరి సంస్మరణర్థం వారి రచనలు రెండు ఇక్కడ పునర్ముద్రిస్తున్నాం.

In loving memory

# Smt. Mathukumalli Suseela



August 3rd 1927 - October 28th 2024

## Shradhanjali

IN LOVING MEMORY

# Smt. Prema Vedagiri

29TH OCTOBER 2024



## SHRADHANJALI

*TCAE* *Vaani Magazine - 2025*

## మాట

**-పవి**

ఈ రోజు రాత్రికి కెనడా ఫ్లైట్ బోర్డు అవ్వాలి, భోజనము చేయంగానే కొంచము పడుకుంటే బావుంటుంది అనిపించింది. అలసటగా అనిపిస్తుంది, ఇక అందరిని కలవడం అయ్యింది, హ్యాపీగా కొద్దీ రోజులు గడిపేము, గూడు చేరుకునే సమయము వచ్చింది. ఇదే సందర్భము పదిఏళ్ల వెనక అయితే ఇంత తొందరగా ఇండియా ట్రిప్ అయిపోయిందా అని అనిపించేది కానీ ఇప్పుడు ఎలాంటి ఫీలింగ్స్ లేదు. ఇదే లైఫ్, టేక్ ఇట్ ఈజీ అండ్ నిభాయించు అంటుంది మనసు. ఇదే సంగతి మావారికి చెపితే జీవితం ఎలా తీసుకుపోతే ఆలా మారాలి అంటారు. నన్ను సమాధానపరిచేందుకు ఆలా అంటారో లేక అయన కూడా అయోమయంగా ఉంటారో అర్ధంకాదు...

నా పేరు శకుంతల మావారు మోహన్, మాకు ఇద్దరు పిల్లలు. ఒక అబ్బాయి, ఒక అమ్మాయి. ఇంకేముంది కంప్లీట్ ఫామిలీ అంటూ అందరు ఆ రోజు ల్లో అంటుంటే హ్యాపీగా ఫీల్ అవుతూ అందరితో మంచి సంబంధాలతో ఆనందముగా జీవితం గడుస్తుంది.

కొన్నేళ్ల తరవాత కెనడా వెళ్లాలన్న ఆలోచన కలిగింది , అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసి చిన్న పిల్లలతో కెనడా దేశం వచ్చాము. ఇక్కడ అన్ని రకాల అనుభవాలు, కొన్ని కొత్త, కొన్ని ఆశ్చర్యం ఇలా కొత్త కొత్త అనుభవాలతో జీవితము ముందుకు వెళ్తున్నది. మన ఇండియా ఫామిలీస్ తో స్నేహం పెంచుకొని ఈ ప్రదేశాన్ని మా రెండో ఇల్లుగా చేసుకున్నాము. మాలాగే ఇక్కడ ఇంకా చాల ఫామిలీస్ ఉన్నారు , వాళ్లందరిలో మనము ఇండియాలో వదిలివచ్చిన కుటుంబ సభ్యలను చూసుకొంటూ మా ఉద్యోగాలు పిల్లల పాలనా వాళ్ళ ఆక్టివిటీస్, పిక్ అప్ డ్రాప్ తతంగాలు ఇలా రోజులు గడిచి పోయినాయి. ఇలా జీవితమూ సాగుతుండగా మనకు బాగా కావలసిన ఆత్మీయలు , బంధువులు , స్నేహితులు ఇలా ఒక్కొక్కరే దేవుని పాదం చేరుకుంటున్నారు. ప్రతి సంఘటనకు ఓవర్ రియాక్ట్ అవుతూ మళ్ళీ ఇదే జీవితము అని ఒకరికొకరు సమాధానము చేసుకుంటూ రోజులు గడిచిపోయాయి, మాకు పెద్ద వయసు దగ్గరకు వస్తున్నది మళ్ళీ మళ్ళీ పాత రోజులు గుర్తుకు వస్తున్నాయి.

చూస్తూ చూస్తూ మా పిల్లలు, ఫ్రెండ్స్ పిల్లలు పెరిగి మంచి చదువులు చదువుకుని వేరే వేరే సిటీస్ మూవ్ అయిపోయారు. సమయముతో ప్రయాణిస్తూ పిల్లలు పేరెంట్స్ అయ్యారు మేము గ్రాండ్ పేరెంట్స్ప్రమోషన్ తీసుకున్నాము. నలుగురు ఉన్న మా సంసారము ఇప్పుడు పన్నెండుగా పెరిగింది. పని ఒత్తిడిలో పిల్లలతో

గడపలేని సమయము ఇప్పుడు మనవడు మానవరాళ్లతో గడుపుతున్నాము.

కాలచక్రము తిరుగుతున్నది కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటున్నాము . సమయముతో పాటు మేము మారుతున్నాము. నేర్చుకుంటున్నాము. మేము ఫ్రెండ్స్ అంత కలిసినప్పుడు ప్రత్యేకంగా లేడీస్, పిల్లల గురించి పాత రోజులు గుర్తు చేసుకుంటూ తెలిసో తెలియకో కళ్ళల్లో నీళ్లొస్తే ఏమి లేదు కొంచము కారంగా ఉంది అని , లేక పోతే కొంచము జలుబు చేసిందని మేనేజ్ చేస్తూ ఉంటాము. ఆ కన్నీళ్లు ఎందుకు అని గుంపులో ఫ్రెండ్స్ కి తెలిసినా తెలియనట్టు ఉండిపోతాము, మేము కూడా అలాంటి సందర్భము చూసి ఉంటాము. ఉదయం ఐదు గంటలకు లేస్తే రాత్రి పడుకునేవరకు రోజంతా నాదే అనుకుంటూ, నేను నా ఫ్యామిలీని ఎంత అయితే అంత సంతోషంగా పెట్టాలి అని అనుకుంటూ ప్రతి ఇంట్లో భార్య భర్త ఆలోచిస్తుంటారు. కానీ ముందు ఒకరోజు మాకు ఏమి పనిలేకుండా చాలా టైం ఉంటుంది అన్న ఆలోచన రాదు. ఆ సమయము వచ్చినప్పుడు అది చేస్తాము ఇది చేస్తాము అని చాలా ధీమాగా ఉంటాము. మన జీవితములో ఎన్నో సంఘటనలు , హ్యాపీ మూమెంట్స్ అన్ని గుర్తుకొస్తే మా జీవితములో ఇన్నిసంఘటనలు జరిగాయా ? ఇదంతా మేము ఎలా హేండిల్ చేసాము అని అనిపిస్తుంటుంది.

ప్రపంచము చాల బిజీగా ముందుకు పరుగెడుతున్నది , మాకు ఫ్రీ టైం ఎక్కువ ఉంది అనిపిస్తుంది. మార్నింగ్ టూ ఈవెనింగ్ ఏదో ఒక విషయములో బిజీగా ఉన్న కొంతసేపు ముక్తంగా ఎవరైనా మాట్లాడితే ఎంత బాగుంటుంది అనిపిస్తుంది. ఇదే సంగతి మావారికి చెప్తే నేనున్నాను నాతో మాట్లాడు అంటారు. ఇండియాలో ఉన్న కసిన్స్ , ఫ్రెండ్స్ తో మాట్లాడాలి అనిపి,స్తుంది . కొన్నిసార్లు ఫోన్ చేస్తాను బాగా మాట్లాడుకుంటాము. మనసుకు చాలా బాగా అనిపిస్తుంది , రోజు ఫోన్ చేసి మాట్లాడితే బాగుండదు. ఇండియాలో నాకు కావలసిన వాళ్ళందరూ ఇప్పుడు ఆన్ లైన్ క్లాస్ జాయిన్ అవుతున్నారు . ఉదయాన్నే భగవద్గీత క్లాస్ ఉంటుంది చదవడము నేర్చుకుంటున్నారు, తర్వాత లలితాసహస్రనామం క్లాస్ ఉంటుంది. ఇలా అందరు చాల బాగా నేర్చుకుంటున్నారు. ఇది చాల మంచిదే కానీ మాటలు కూడా కావాలి కదా? వీళ్ళు ఆన్ లైన్ అటెండ్ అవుతున్న క్లాస్ వన్ వే , వాళ్ళు చెప్తుంటారు కొద్ది రోజుల తరవాత నేర్చుకున్నది వాళ్ళకి వీళ్ళు చదివి వినిపిస్తారు. తప్పులు గురువుగారు సరిదిద్దుతారు ఇక్కడ కూడా ఓన్లీ పద్యాలూ గురించి డిస్కస్ చేస్తారు, వేరే సంభాషణ ఉండదు. గ్రూప్లో ఎవరు ఎక్కడనించి జాయిన్ అయినారు తెలియదు , మనము గ్రూప్లో ఉన్నట్టు కనిపిస్తుంది కానీ ఒకరికొకరు తెలియరు.. టైం దొరికినప్పుడు

ప్రాక్టీస్ చేస్తుంటారు , నెక్స్ట్ క్లాసుకి తయారు అవుతారు ఇలా అందరూ బిజీగా ఉన్నాము అనుకుంటారు... కానీ ఒకరికొకరు మాట్లాడుకుంటే ఎంత బావుంటది..... ప్రాక్టీస్ అయిపోతే అందరూ సీరియల్స్ బిజీ లేకపోతె ఫోన్ బిజీ, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ ఇలా ఒంటరిగానే ఎక్కువ గడుపుతున్నారు, ఇంట్లో అందరూ ఉ న్నా ముందు లాగా మాటలు లేవు. ఇక యంగ్ జనరేషన్ వేరే రకము, చూడంగానే చాల ఆప్యాయతగా మాట్లాడతారు , ఐదు నిమిషాల్లో వాళ్ళ లోకంలోకి వెళ్ళిపోతారు . కెనడాలో పిల్లలు కూడా ఇదే కథ, టైం దొరికితే ఫోన్ చూడాలి అనుకుంటున్నారు. ఇదంతా ఎవరు ఎవరికీ నేర్పించారు? ఎంత సామాన్యంగా అయిపొయింది, ఎవరూ దీని గురించి కంప్లైంట్ చేయరు. అందరూ ఇక ఇలాగే ఉంటుంది అని సెట్ అయిపొయ్యారు ఇక కొద్దీ రోజులకు మనతో ఎవరైనా కాసేపు మాట్లాడితే బావుంటది అన్న రోజులు వస్తాయేమో? ఒక గంట సేపు నాతో మాట్లాడితే కొంత డబ్బులు ఇస్తాము అన్న రోజ్జులు చాల దూరంగా లేదు అనిపిస్తుంది, నాకు అనిపించినట్లే మీకుకూడా అనిపిస్తుందా ?

# స్త్రీ ధర్మం, స్వాతంత్ర్యం

## మతుకుమల్లి సుశీల

[***<u>ఈ వ్యాసం మార్చి 22, 1961 లో</u>*** ఆంధ్ర పత్రిక సచిత్ర వార పత్రికలో ప్రచురితమైనది. అంతకు ముందు దీపావళి సందర్భంలో, పత్రిక వారు నిర్వహించిన 'స్త్రీ ధర్మం, స్వాతంత్ర్యం" అనే అంశంపై వచ్చిన వ్యాసాలకు స్పందనగా సుశీల గారు ఈ వ్యాసాన్ని రచించారు. సుదీర్ఘమైన ఈ వ్యాసాన్నుంచి కొంత భాగమే ఇక్కడ పొందుపరుస్తున్నాను. స్త్రీ స్వాతంత్ర్యం లో ఒక భాగ మైన స్త్రీ విద్య గురించి సుశీల గారు అరవై నాలుగు సంవత్సరాల కిందట వెలిబుచ్చిన అభిప్రాయాలని ప్రస్తుత భారతీయ స్త్రీల జీవిత వాస్తవాలతో పోల్చి చూస్తే, అప్పటి ఆమె ఆలోచనలు ఎంత ముందుకు ఉన్నాయో, ఆమె ఊహించిన పురోగమనం ఎంతవరకూ సాధించామో తెలుస్తుంది.

స్త్రీ విద్యావతి అయితే ఆమె కుటుంబ నిర్వహణలో, కుటుంబంలోని వాతావరణంలో ఒక ప్రత్యేక సంస్కారం కనిపిస్తుంది. ఇది కళాశాల విద్యే కానక్కరలేదు. చదివిన విషయం యితరుల సహాయం లేకుండా అర్థం చేసుకోవటానికీ, క్రమ బద్ధంగా ఆలోచించటానికీ అవసరమైన విజ్ఞానం ఏ విధంగా వీలైతే ఆవిధంగా (ఇంట్లో గానీ, విద్యాలయాల్లోగానీ) సాధించవచ్చు.

"స్త్రీకి ఎటువంటి విద్య కావాలి?" అనే ప్రశ్న ఆలోచిస్తున్నప్పుడు, అసలు ఈ సందేహం సంపాదకులకు నిజంగా కలిగిందా? లేక కేవలం మన స్త్రీల మనస్తత్వాలు ఎంతవరకు మారాయో కనిపెట్టేందుకు ఇది ఒక పరీక్షగా పెట్టారా? అని నాకు సందేహం కలిగింది. నా మట్టుకు నాకు ఈ ప్రశ్నకు అవసరం కనిపించలేదు.

"ముదితల్ నేర్వగరాని విద్య గలదే ముద్దార నేర్పించినన్" అనే సూక్తి నిన్నా మొన్నటిది కాదు. మనకు చాలా పూర్వులు స్త్రీలు కూడా, విలువిద్యా, కత్తి సాము, గుర్రపు స్వారీ మొదలైన విద్యలు నేర్చుకున్నా రనేందుకు చారిత్రికాధారాలున్నాయి. ఉభయ భారతి, గార్గి, మైత్రేయి వంటి మహిళామణులు పురుషులతో సమానంగా వేదశాస్త్రాలూ, ఉపనిషత్తులు పాంగోపాంగంగా అభ్యసించారు.

స్త్రీ పురుషుల విద్యాభ్యాసంలో తేడా ఉండాలనే భావం ఈ మధ్య కాలంలో ప్రబలినదే కానీ, ప్రాచీనకాలమునుంచీ ఉన్నది కాదు. ప్రస్తుత కాలంలో ఇంజనీరింగ్ నుంచి అటామిక్ రీసర్చ్ వరకూ స్త్రీలకు అనవసరమైనదీ, నిరుపయోగమైనదీ ఏదీ లేదు. అవకాశం ఉన్నంత వరకూ ప్రతీ స్త్రీ పురుషునితో సమానంగా విద్యాభ్యాసం చేయవలసినదే! ప్రస్తుత విద్యావిధానం సరి అయినదా? కాదా? అంటే, అది వేరే విషయం. అది స్త్రీలకు పనికివస్తుందా అంటేనే చిక్కు.

విద్యాభ్యాసానికి లక్ష్యం ఉద్యోగమే కాదు. అవసరం, అవకాశం ఉన్న స్త్రీలు ఉద్యోగం చేయవచ్చు. లేనివారు తమ విద్యను సద్వినియోగం చేసుకోవచ్చు. ఉదాహరణకు -- ఇంజనీరింగ్ చదివిన స్త్రీ ఉన్నదనుకోండి. వీలైతే ఉద్యోగం చేస్తుంది. ఉద్యోగం చేయక పోయినా, ఆమె విద్య నిరర్ధకం కాదు. ఆమె ఇంటిలో ఒక గదిని వర్క్ షాపుగా ఏర్పరుచుకుని, తీరిక సమయాలలో రీసెర్చ్ చేస్తూ, తన జ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటుంది. ఇంజనీరింగ్ చదివే తన పిల్లలకు సహాయం చేస్తూ, ట్యూటర్ల ఖర్చు తగ్గిస్తుంది. లేకపోతే, ఇంట్లో కూర్చుని, ఇతరుల ఇళ్ళకు, వేరే భవనాలకు ప్లానులు వేసి, సలహాలిచ్చి, ధనార్జన చేస్తుంది. ఇలాగే ఇతర విద్యలకూ తగిన ఉపయోగం ఉంటుంది.

తీరిక సమయాలలో కుట్లు, చేతి పనులూ మొదలైనవి చేసుకుంటూ కాలం గడపాలనే ధృక్పదం మారితే, కొంతవరకూ పురోగమించామనుకోవచ్చు.




By Tvishi Tanugula


SPORTS
Edmonton Sunrisers

Telugu Cultural Association of Edmonton

1969

తెలుగు సాంస్కృతిక సంఘము